జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



రంగారెడ్డి మంగళవారం 4 ఆగస్టు 2026 సంపుటి : 17 సంచిక :13 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# బస్సులు లేక.. టైంకు రాక



నగరంలో బస్సులు సకాలంలో రాకపోవడంతో వర్షం కురిసినప్పుడు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గంటల తరబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సి వస్తున్నదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సుల సంఖ్య పెంచాలంటూ ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తులు చేసినా పట్టించుకోవడం లేదంటున్నారు. వచ్చిన బస్సులు కూడా రద్దీగా ఉంటున్నాయి. కొన్ని చోట్ల బస్సు షెల్టర్లు లేకపోవడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడాల్సి వస్తున్నది. మరోవైపు నగర శివార్ల పూర్తిస్థాయిలో బస్సులు నడపడం లేదు. నగర శివార్లకు రాత్రి 9 దాటిందంటే ప్రయాణ కష్టాలు తప్పడం లేదు. హుషారుపల్లి, ఆదిబట్ల, దుండిగల్, మోకీల, శంకర్‌పల్లి, కొల్లూర్ నియోపొలిస్ సమీపంలోని ప్రాంతాలకు సమయపాలన లేని అరకొర బస్సులు కాకుండా సరిపడా నడపాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

# "మిడ్ టౌన్" పై ఎందుకంత మమకారం




నోటీసులు ఇచ్చారు.. చర్యలు మరిచారు:

'మిడ్‌టౌన్' అక్రమ ప్రహరీపై అధికారుల మౌనం!

నిర్మాణ సమయంలోనే హెచ్చరిక పత్రాలు.. ఆపై నిమ్మకు నీరెత్తిన వైనం

పూర్తిస్థాయిలో వెలసిన అక్రమ గోడ.. చోద్యం చూస్తున్న యంత్రాంగం

పత్రికల్లో కథనాలు వచ్చినా ఉలుకూ పలుకూ లేని అధికారులు

# భారతదేశంలో విద్యా రంగంతో అనుసంధానం మరింత బలోపేతం దిశగా పెగా

కృత్రిమ మేధ సాఫ్ట్‌వేర్‌ను అందించే పెగాసిస్టమ్స్ ఇన్‌కార్పొరేషన్ 'పెగాఇన్నోవేట్' వేదికగా 'యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్' కింద కొత్త విశ్వవిద్యాలయ భాగస్వామ్యాలను, ఉన్న బంధాల విస్తరణను ప్రకటించింది. ఏజెంటిక్ ఏఐ, ఇంటెలిజెంట్ ఆటోమేషన్ రంగాల పని తీరును పూర్తిగా మారుస్తున్న తరుణంలో పెగా ఈ నైపుణ్యాలను ఇంజినీరింగ్ విద్యలోనే భాగం చేస్తోంది. ఇప్పటికే 23 విశ్వవిద్యాలయాలు ఈ ప్రోగ్రామ్‌లో భాగస్వామ్యం కలిగి ఉన్నాయి. ఈ ఏడాది మరో 30 నుంచి 40 విశ్వవిద్యాలయాలను ఇందులో కలపాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా వేము టెక్నికల్ యూనివర్సిటీ నూతన భాగస్వామిగా చేరింది. యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ & మేనేజ్‌మెంట్ కోల్‌కతా, వోక్సెన్ యూనివర్సిటీలు పెగా విద్యా భాగస్వామ్య విస్తరణకు నిదర్శనంగా నిలిచాయి.



Pegasystems Deepens Academic Integration in India with New and Expanded University Partnerships.

# క్రీడాపోటీలతో కొత్త ఉత్సాహం మానసిక ఉల్లాసం



ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల భద్రతకు పోలీసుల విధులు

పోలీసుల కష్టానికి తగిన గుర్తింపునిచ్చేలా ప్రభుత్వం కృషి...

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి...

టీజీఎస్పీ మూడో బెటాలియన్‌లో ఇంటర్నల్ స్పోర్ట్స్ మీట్...

# అభివృద్ధి ధ్యేయం-ప్రజా సేవే లక్ష్యంగా ముందుకెళ్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ ఆగష్టు 3(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం సర్కిల్, మహాదేవపురం డివిజన్‌లోని బతుకమ్మ బండ ప్రాంతంలో రూ.80 లక్షల వ్యయంతో, అలాగే కైసర్ నగర్‌లో రూ.1.20 కోట్ల వ్యయంతో మంజూరైన మొత్తం 2 కోట్ల విలువైన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ మొట్టమొదటి ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక బస్తీ వాసులు రోడ్ల సౌకర్యం లేకపోవడంతో ప్రతి వర్షాకాలంలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం గెలిచిన ఎమ్మెల్యే హ్యాట్రిక్ ఎమ్మెల్యే అని చెప్పుకుంటూ సోషల్ మీడియాలో యాక్టింగ్ చేయడం తప్ప అభివృద్ధిపై దృష్టి సాధించకుండా ఎంతసేపు ప్రభుత్వం వద్ద నిధులు లేవంటూ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు, ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంలో సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు, ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఉచిత విద్యుత్తు,ఉచిత బస్సు, సన్న బియ్యం,వంటి పథకాలను ప్రభుత్వం అమలు పరుస్తుందని తెలిపారు, రామన్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి మరింత అభివృద్ధికి దోహతపడాలని స్థానికులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ పాటు



స్థానిక నాయకులు బుచ్చిరెడ్డి, తోసీఫ్, పూలమ్మ, ప్రసాద్, నరేందర్ రెడ్డి, జమీల్ పాషా, పరమేశ్వర్ పంతులు, సంగయ్య, మహేష్ రెడ్డి, రాములు,జబ్బర్,రసూల్, ముక్తార్ భవానీ ,సలీం,తదితరులు పాల్గొన్నారు

# కే.వి. స్కూల్‌లో 'అరైవ్ అలైవ్' ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం ఏసిపి శంకర్ రాజ్




**బోయిన్ పల్లి, ఆగస్టు 03.(ప్రజా జ్యోతి):** మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్-1 డీసీపీ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ పర్యవేక్షణలో "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో కే.వి. స్కూల్, పికెట్ (మారేడ్ పల్లి)లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుమలగిరి ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు రోడ్డు భద్రత ప్రాముఖ్యత, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, బాధ్యతాయుతమైన రహదారి వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో సీటుబెల్ట్ వినియోగించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, మైనర్లతో వాహనాలు నడపించరాదని, లేన్ క్రమశిక్షణ పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు.కార్యక్రమంలో తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఐ.వి. రమణయ్య, సబ్ ఇన్‌స్పెక్టర్లు, కే.వి. స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ముకేష్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ రోడ్డు భద్రతకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# ఆషాఢ మాసం వేళ ఆస్బెస్టాస్ కాలనీలో గోరింటాకు పండుగ వైభవం

**శ్రీ రేణుక ఎల్లమ్మ -- నల్ల పోచమ్మ ఆలయంలో మహిళల సందడి**

**తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా వేడుకలు**



**కూకట్‌పల్లి, ఆగస్ట్ 03 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి ఆస్బెస్టాస్ కాలనీలోని శ్రీ రేణుక ఎల్లమ్మ -- నల్ల పోచమ్మ ఆలయం ఆషాఢ మాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల సౌరభాన్ని వెదజల్లింది. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన గోరింటాకు పండుగలో కాలనీలోని మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంతో ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. తెలంగాణ ఆచార వ్యవహారాల్లో విశిష్ట స్థానాన్ని కలిగిన గోరింటాకు పండుగను మహిళలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఒకరికి ఒకరు గోరింటాకు పెట్టుకుంటూ, సంప్రదాయ పాటలు ఆలపిస్తూ, మంగళహారతులు ఇస్తూ పండుగకు ప్రత్యేక శోభ తీసుకొచ్చారు. రంగురంగుల చీరలు, సంప్రదాయ ఆభరణాలతో అలంకరించుకుని విచ్చేసిన మహిళలు ఆలయ ప్రాంగణాన్ని కళకళలాడేలా చేశారు. ఈ సందర్భంగా ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం మహిళలు కలిసి గోరింటాకు కార్యక్రమాన్ని నిర్వహించి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పెద్దలు మాట్లాడుతూ, గోరింటాకు పండుగ అనేది కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాదని, మహిళల మధ్య అనుబంధాన్ని పెంపొందించే సామాజిక వేడుక అని పేర్కొన్నారు. ఇలాంటి పండుగలు కొత్త తరానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేస్తాయని అన్నారు. వేడుకల్లో పాల్గొన్న మహిళలు ఆషాఢ మాసంలో అమ్మవారి ఆశీస్సులతో గోరింటాకు పెట్టుకోవడం శుభప్రదమని, ప్రతి ఏడాది ఇదే ఉత్సాహంతో ఈ పండుగను నిర్వహిస్తామని తెలిపారు. చివరగా ఆలయ కమిటీ సభ్యులు వేడుకల విజయవంతానికి సహకరించిన మహిళలకు, భక్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తి, ఆనందం, సంప్రదాయాల సమ్మేళనంగా నిర్వహించిన ఈ గోరింటాకు పండుగ ఆస్బెస్టాస్ కాలనీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, తెలంగాణ సంస్కృతి వైభవాన్ని మరోసారి ప్రతిబింబించింది.

# కేర్ హాస్పిటల్స్‌లో ఆధునిక ఎంఐసీయూ ప్రారంభం




**హైదరాబాద్, ఆగస్ట్ 03 (ప్రజా జ్యోతి) :** కేర్ హాస్పిటల్స్ మలక్‌పేట్‌లో అత్యాధునిక మెడికల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్(ఎంఐసీయూ)ను ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా చేతుల మీదుగా ప్రారంభించినట్లు ఆస్టర్ డీఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్ సీఈఓ(ఇండియా-2) డా.పవన్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ఎంఐసీయూ ద్వారా 24 గంటల అత్యవసర క్రిటికల్ కేర్ సేవలను ఆధునిక సాంకేతికతతో అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సీఈఓ నిలేష్ గుప్తా, సీఓఓ ప్రవీణ్ కుమార్ ఎడ్ల, కార్పొరేటర్ షేక్ మొహినుద్దీన్ అబ్రార్, డా.శ్రీధర్, డా.వజ్రపు రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు నూతన సీఐ నాగార్జున రెడ్డిని సన్మానించిన

**మల్లాపూర్ తాండ మాజీ ఉప సర్పంచ్ దశరథ్ నాయక్**



**కొత్తూర్ ఆగస్టు 03 (ప్రజా జ్యోతి )** కొత్తూరు నూతన సిఐ నాగార్జున రెడ్డిని మల్లాపూర్ తాండ మాజీ ఉప సర్పంచ్ దశరథ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వారు కోరారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి నాయక్,ఉప సర్పంచ్ శంకర్ నాయక్, వాడు సభ్యుడు రవి నాయక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మోహన్ నాయక్,లోబ్యా నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుకలు

**ముఖ్య అతిథులుగా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రమేష్**

**శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం వెంకట్ రెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 03(ప్రజాజ్యోతి)** విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావన, క్రమశిక్షణను పెంపొందించే లక్ష్యంతో తుర్కయంజాల్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో ఇన్వెస్టిచర్ (ప్రమాణ స్వీకార) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రమేష్, శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం వెంకట్ రెడ్డి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యా, క్రీడా, సహపాఠ్య కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వివిధ హౌస్‌లకు కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు, ప్రిఫెక్ట్‌లుగా ఎంపిక చేసి వారికి బ్యాడ్జీలు,సాష్‌లు అందజేశారు.అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన విద్యార్థులతో ప్రమాణ స్వీకారం చేయించి, పాఠశాల ప్రతిష్ఠను నిలబెట్టేలా నిజాయితీ, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అన్ని రంగాల్లో తమ ప్రతిభను కనబరిచేలా ప్రోత్సహిస్తూ ఇలాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.అనంతరం శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నాయకత్వం అనేది హోదా కాదని,సేవా భావంతో ముందుండి అందరినీ కలుపుకుని నడిపించే లక్షణమే నిజమైన నాయకత్వమని పేర్కొన్నారు.విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, సామాజిక బాధ్యతలను అలవరుచుకుని భావి భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రిన్సిపాల్ శమంతకమణి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటుగా క్రీడల్లో ప్రోత్సహించడమే కాకుండా నాయకత్వ లక్షణాలను అలవర్చేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. సాంస్కృతిక కార్యక్రమాలు,విద్యార్థుల కవాతు,హౌస్‌ల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కోఆర్డినేటర్ జితేందర్, డీన్ సాయి సంతోష్, ప్రైమరీ కోఆర్డినేటర్ పరిమళ,ఏవో చంద్రశేఖర్, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ ప్రీతి, జోనల్ పెట్ అయోధ్య,పీఈటి అద్భుత కుమార్, ఉపాధ్యాయ బృందం, పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# దుండిగల్ గ్రామంలో రూ.70 లక్షల సిఎంసీ నిధులతో యూ జి డి పనులకు శంకుస్థాపన



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 3(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ గ్రామం, 296వ డివిజన్‌లో ఉన్న డ్రైనేజీ, మౌలిక సదుపాయాల సమస్యలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి రాగా, ఆయన ప్రత్యేక చొరవతో సిఎంసీ నిధుల నుంచి రూ.70 లక్షలు మంజూరయ్యాయి.ఈ నిధులతో దుండిగల్ గ్రామంలో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూ జి డి ) అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన పారిశుధ్య సదుపాయాలు కల్పించడంతో పాటు దుండిగల్ గ్రామం, 296వ డివిజన్ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు అమరం ముత్యం రెడ్డి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకుల ప్రేమ్ కుమార్ పటేల్, కావలి శశి కుమార్, ఆకుల మధు, చిన్న ముత్యం రెడ్డి, బిక్షపతి రెడ్డి, ఉదయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ వాతావరణంలో ఘనంగా క్రైమ్ మిర్రర్ పాత్రికేయుడు పంతం వెంకటేష్ పటేల్ జన్మదిన వేడుకలు

**శాలువాతో సన్మానం.. కేక్ కట్.. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులు, సహపాత్రికేయులు, నాయకులు**



కూకట్‌పల్లి, అగస్ట్ 03 (ప్రజా జ్యోతి) :శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధి పాపిరెడ్డి నగర్ కాలనీలో నివాసముంటున్న క్రైమ్ మిర్రర్ పాత్రికేయుడు పంతం వెంకటేష్ పటేల్ జన్మదిన వేడుకలు సోమవారం ఆత్మీయ వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. పాపిరెడ్డి నగర్ పార్క్‌లో జరిగిన ఈ వేడుకలకు స్నేహితులు, సహ పాత్రికేయులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వేడుకల సందర్భంగా పంతం వెంకటేష్ పటేల్‌తో కేక్ కట్ చేయించి, పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమం మొత్తం స్నేహపూర్వక వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది. ఈ సందర్భంగా మాట్లాడిన స్నేహితులు, సహపాత్రికేయులు మాట్లాడుతూ, పంతం వెంకటేష్ పటేల్ సమాజ సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ, ప్రజా ప్రయోజనాలకు అంకితభావంతో పాత్రికేయ సేవలు అందిస్తున్నారని కొనియాడారు. క్రైమ్ మిర్రర్ దినపత్రిక ద్వారా ప్రజలకు ఉపయోగపడే వార్తలు, సామాజిక చైతన్యాన్ని పెంపొందించే కథనాలు ప్రచురిస్తూ పాత్రికేయ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. అలాగే ఆయన వృత్తి జీవితంలో మరిన్ని విజయాలను అందుకోవాలని, ప్రజల విశ్వాసాన్ని మరింతగా చూరగొనాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ సమాజ సేవలో ముందుండాలని మనస్ఫూర్తిగా అభిలషించారు. అనంతరం పంతం వెంకటేష్ పటేల్ మాట్లాడుతూ, తన జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యక్షంగా వచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ, ఫోన్, సందేశాలు, సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు అందించిన మిత్రులు, బంధువులు, సహచర పాత్రికేయులు, నాయకులు, అభిమానులందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తమపై చూపుతున్న ప్రేమాభిమానాలు, ఆదరణ జీవితాంతం మరువలేనివని పేర్కొన్నారు. ఈ జన్మదిన వేడుకలు స్నేహబంధాలను మరింత బలోపేతం చేస్తూ, ఆత్మీయ అనుబంధాలకు నిదర్శనంగా నిలిచాయని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం ముగింపులో అందరూ కలిసి పంతం వెంకటేష్ పటేల్‌కు మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన

**ఆదిభట్ల సర్కిల్ పరిధిలో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు**

**తల్లిపాలతో పిల్లలలో రోగనిరోధకశక్తి పెరుగుతుంది**

**ఆదిభట్ల సర్కిల్ ఏఎంసి బి ఎన్ కే రమేష్**



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 3 ప్రజాజ్యోతి:** ఆదిభట్ల డివిజన్లో ఘనంగా ప్రపంచం తల్లిపాల ప్రాముఖ్యత వారోత్సవాలపై ఏఎంసీ రమేష్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం శంషాబాద్ జోన్ ఆదిభట్ల సర్కిల్ పరిధిలో, ఆదిభట్ల డివిజన్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐసిడిఎస్ జిహెచ్ఎంసి సంయుక్తంగా, డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి పర్యవేక్షణలో, ఏఎంసి బి ఎన్ కే రమేష్, తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం "దీతీమ్ఖుర్టవవఎఅఅస్త్ర టశీతీ ఖ వాబర్ఖుఅఖుఎశ్రీవ క్ఖుతీఅస్త్ర వాఅటవ: క్తీవఅస్త్రీప్త్రవఅఅస్త్ర ఔప్త్ఖ్ ఔశీతీఎం" అనే ఈ ఏడాది థీమ్‌ను పురస్కరించుకొని గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత, పుట్టిన గంటలోపు శిశువుకు తల్లిపాలు ఇవ్వడం, మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాల్సిన అవసరం, తల్లి మరియు శిశువు ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఎంసి మాట్లాడుతూ.... తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని, అలాగే తల్లిలో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, ఊబకాయం వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ బి.వై. భాస్కర్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొని ప్రజలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

# టీఆర్ఎస్ పార్టీలో చేరిన మల్లేపల్లి శ్రీనివాస్

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చేవెళ్ల ఇంచార్జ్ బేగరి రాజు**



**చేవెళ్ల ఆగస్టు 03 (ప్రజా జ్యోతి):** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం చేవెళ్ల మండల అధ్యక్షుడు మల్లేపల్లి శ్రీనివాస్ తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి బేగరి రాజు ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బేగరి రాజు మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని అన్నారు. మల్లేపల్లి శ్రీనివాస్ చేరికతో చేవెళ్ల మండలంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మల్లేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, పార్టీ ఆశయాలు, ప్రజా సేవా కార్యక్రమాలకు ఆకర్షితుడై టీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

# ఎంఎస్ఎంఈ రుణాల విస్తరణకు సారథి ఫైనాన్స్ 11 కొత్త శాఖలు

**హైదరాబాద్, ఆగస్టు 03 (ప్రజా జ్యోతి):** ఎంఎస్ఎంఈలకు రుణ సేవలు అందిస్తున్న ఎన్‌బీఎఫ్‌సీ సారథి ఫైనాన్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 11 కొత్త శాఖలను ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఏపీలో మచిలీపట్నం, మదనపల్లె, అమలాపురం, తాడేపల్లిగూడెం, నందిగామ, అనంతపురం, తుని, తెలంగాణలో ఆదిలాబాద్, నాగర్‌కర్నూల్, కొత్తగూడెం, సిద్ధిపేటలో శాఖలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వీటి ద్వారా సెక్యూర్డ్ బిజినెస్ లోన్స్, లోన్ అగైనెస్ట్ ప్రాపర్టీ సేవలను సూక్ష్మ, చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి వృత్తి నిపుణులకు అందించనున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా మరో 50-60 శాఖలు ప్రారంభించడమే లక్ష్యమని వెల్లడించారు. భారత ఎంఎస్ఎంఈ రంగంలో సుమారు రూ.44 లక్షల కోట్ల రుణాల కొరత ఉందని, స్థానిక అవసరాలకు అనుగుణంగా సేవలను విస్తరిస్తున్నామని తెలిపారు.

# ఒక రిపోర్టర్ అండతో భారీ అక్రమ నిర్మాణం

**అధికారులు రాజకీయ నాయకులు నేను చెప్పిందే వింటారు ఓ రిపోర్టర్**

**60 గజాల స్థలాన్ని రోడ్డుపై నిర్మాణం చేసి 100 గజాలు సృష్టించిన... ఓ రిపోర్టర్**

**నా మాటే నిర్మాణానికి అనుమతి...! ఎన్ని అంతస్తులు వేసుకున్న ఎలాంటి చర్యలు ఉండవు....**

**అక్రమనిర్మాణాలపై**

**ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు**



**ఉప్పల్,ఆగస్టు 3,(ప్రజాజ్యోతి)** బోడుప్పల్ సర్కిల్ 10 పరిధిలోని అంబేద్కర్ నగర్ (హెచ్.ఎం.డి.ఏ) హుడా లే అవుట్ సర్వేనెంబర్ 63/1 లో అప్పటి ప్రభుత్వం 60 గజాల చొప్పున పేద ప్రజలకు పట్టాలి ఇవ్వడం జరిగింది. ఈ పట్టా వెనుక భాగంలో అక్షరాలతో ఉంది.ఒకవేళ నిర్మాణం చేసుకుంటే ఒక అంతస్తు పై మరో అంతస్తు తప్ప, రెండు మూడువేసుకునే అధికారం లేదు.అని రాసి ఉంటుంది. ఏకంగా రోడ్డుపై కి ఆరు అడుగులు బయటికి వచ్చి అక్రమంగా మూడంతస్తులు, నిర్మాణాం వెసిన పట్టించుకోని అధికారులు ఈ అక్రమ కట్టడాల వెనుక ఒక రిపోర్టర్ ఉన్నారని, అందుకే ఈ అక్రమ నిర్మాణం జోలికి వెళ్లకుండా అధికారులు మౌనం పాటిస్తున్నారని, ప్రజలు అనుకుంటున్నారు. బోడుప్పల్ సర్కిల్ కి భారీ ఆదాయం గండికొడుతున్నారు.

ఇప్పటికైనా ఈ అక్రమనిర్మాణం రోడ్లో పైకి వచ్చిన భాగాన్ని తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# సేవలను గుర్తించి వారికి సన్మానం నిర్వహించారు.



శ్రీ సాయి చంద్ర చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ శ్రీ ఎం తిరుపతి గారిని సన్మానించిన టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మన్యబోయిన కృష్ణ యాదవ్. తిరుపతి గారి చేసిన సేవలు విద్యార్థులకు. కళాకారులకు. అన్ని మతాలకు కులాలకు 16 సంవత్సరాల నుంచి చేస్తున్న సేవలను గుర్తించి వారికి ఈరోజు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏం ప్రదీప్ కుమార్. గోపి సురేందర్ సునీల్ పాల్గొన్నారు

# మేడిపల్లిలో బోనాలకు ముస్తాబవుతున్న అమ్మవారి ఆలయాలు



**ఉప్పల్, ఆగస్ట్3,(ప్రజాజ్యోతి)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ మేడిపల్లిలో ఆగస్టు 9న నిర్వహించనున్న బోనాల ఉత్సవాల సందర్భంగా దేవాలయాలు ముస్తాబ వుతున్నాయి. ఈ సందర్భంగా మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి మేడిపల్లి లోని మహంకాలమ్మ టెంపుల్, విష్ణు పురి ఎంక్లేవ్ లోని అమ్మవారి ఆలయాన్ని వివిధ దేవాలయాలను సందర్శించారు. ఆయా ఆలయాల కమిటీ సభ్యులతో కలిసి బోనాల ఏర్పాట్లను పరిశీలించిన ఆయన, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఆలయాల వద్ద పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్ వెలుగులు, భద్రతతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు.బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని తుంగతుర్తి రవి కోరారు. ఈ కార్యక్రమం లో భాస్కర్, నాగరాజు,ప్రణయ్, శరత్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జూలైలో అత్యుత్తమంగా ట్రాక్టర్ల విక్రయాలను నమోదు చేసిన సోనాలికా



**హైదరాబాద్:** భారతదేశపు నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ అయిన సోనాలికా ట్రాక్టర్స్, ఖీ'27లో తన బలమైన వృద్ధి వేగాన్ని కొనసాగిస్తూ, జూలై నెలలో ఇప్పటివరకు ఎన్నడూ లేనంత ఉత్తమ పనితీరును నమోదు చేసింది. కంపెనీ మొత్తం 11,442 ట్రాక్టర్ల విక్రయాలను సాధించింది. దేశీయ మార్కెట్లో పరిశ్రమలోనే అత్యధికంగా 27.2% వృద్ధిని నమోదు చేయడం ద్వారా, దేశీయ ట్రాక్టర్ పరిశ్రమ వృద్ధి కంటే 1.3 రెట్లు మెరుగైన పనితీరును కనబరిచింది. ఈ రికార్డు స్థాయి పనితీరుపై ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రమణ్ మిట్టల్ మాట్లాడుతూ, "మా 27.2% దేశీయ వృద్ధి పరిశ్రమలోనే అగ్రగామి విజయంగా నిలిచింది. ఈ వృద్ధి మమ్మల్ని మార్కెట్ వాటాలో అత్యధిక వృద్ధిని సాధించిన సంస్థగా నిలబెట్టినందుకు మేము గర్విస్తున్నాము. అలాగే, జూలైలో ఇప్పటివరకు ఎన్నడూ లేనంతగా 11,442 ట్రాక్టర్ల అత్యధిక మొత్తం విక్రయాలను నమోదు చేయడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. రైతులకు అత్యుత్తమమైన ఉత్పత్తులు, పరిష్కారాలను అందించాలనే మా వ్యూహాత్మక నిబద్ధతకు ఇది ప్రతిబింబం అన్నారు.

# ప్రజా వాణికి 8 వినతులు

**సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి**

**ఆర్డీఓ పార్థసింహారెడ్డి**



**చేవెళ్ల ఆగస్టు 03(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ఆర్డీఓ పార్థసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 8 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన 2, పింఛన్‌లకు సంబంధించిన 6 దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ పార్థసింహారెడ్డి మాట్లాడుతూ.. ప్రజావాణికి వచ్చే ప్రతి వినతిని సంబంధిత శాఖ అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, నిబంధనల మేరకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా స్పందించి, ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వంగపండు,గద్దర్‌కు ఘన నివాళి ఏర్పాట్లు



**అల్వాల్, ఆగస్టు 3 ప్రజా జ్యోతి** ప్రజా గేయకారులు వంగపండు ప్రసాద్ 6వ వర్ధంతి, ప్రజా కవి గద్దర్ 3వ వర్ధంతి సందర్భంగా ఆగస్టు 6న గురువారం అంబేద్కర్ నగర్ కాలనీ, అల్వాల్‌లో ఘన నివాళి కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాల వద్ద ఈ కార్యక్రమం జరగనుంది.అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ, గద్దర్ అభిమానుల సంఘం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం ఫ్రంట్, జజ్జనక కళామండలి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ జి.వి. వెన్నెల గద్దర్ హాజరుకానుండగా, ప్రజా గాయకులు నల్లమల మురళి, గద్దర్ సాంబన్న, వరంగల్ ఎన్. అశోక్ (దండోరా కళామండలి జాతీయ అధ్యక్షుడు), బచ్చలకూర సురేష్, గద్దర్ కళామండలి డోలాక్ విజయ్ తదితర కళాకారులు తమ విప్లవ గీతాలతో ప్రత్యేక ప్రదర్శనలు ఇవ్వనున్నారు.ప్రజల బాధలు, గాధలను పాటల రూపంలో ప్రజల్లో చైతన్యం కలిగించిన వాగ్గేయకారులు వంగపండు ప్రసాద్, గద్దర్‌కు ఘనంగా నివాళులర్పించేందుకు దళిత, ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, యువజనులు, ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గద్దర్ అభిమానుల సంఘం అధ్యక్షుడు సి.ఎల్. యాదగిరి కోరారు. అలాగే ఈ సమాచారాన్ని మిత్రులు, బంధువులకు చేరవేసి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. సంప్రదింపుల కోసం 8008000276 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# బోనాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 3(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ నెల 9న మల్లంపేటలో ఘనంగా జరగనున్న బోనాల పండగ ఉత్సవాల ఏర్పాట్లపై, కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ బోనాల పండుగకు వేలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, ఉత్సవాలను సజావుగా మరియు సురక్షితంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను సమీక్షించారు. వారు సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి, ట్రాఫిక్ నిర్వహణ, వీధి దీపాలు, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశు ధ్యం మరియు ఇతర అవసరమైన పౌర సదుపాయాల కల్పన వంటి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు తెలిపారు. సుమారు పదివేల మంది స్థానికులు మరియు భక్తులు ఈ వేడుకల్లో పాల్గొంటారని అంచనా వేస్తున్న నేపథ్యంలో, బోనాల ఉత్సవాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా జరిగేలా అందరి మధ్య సమన్వయం అవసరమని వారు తెలిపారు. ఉత్సవాలకు ముందే పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ పూర్తి చేయించాలని కమిటీ సభ్యులు తెలియజేశారు. మల్లంపేట్ బోనాల వేడుకలను ఘనంగ నిర్వహించటం లో చేయడంలో స్థానిక నాయకులు వాలంటీర్లు మరియు భక్తులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మాదాస్ వెంకటేష్, విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కుంట్ల అమర్నాథ్, వార్డు ప్రెసిడెంట్ ఉప్పరి లక్ష్మణ్, నాయకులు మాదాస్ నవీన్, నరసింహ, కోటేష్, అరుణ్, క్రాంతి, శ్రీకాంత్, పెంటేష్, మల్లేష్, వాసవి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే నారాయణరావుతో కంజర్ల విజయలక్ష్మి యాదవ్ భేటీ

**గంటపాటు కొనసాగిన సమావేశం..**

**సేవా కార్యక్రమాలపై మాజీ ఎమ్మెల్యే ప్రశంసలు**



**బషీరాబాద్, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):**మాజీ ఎమ్మెల్యే నారాయణరావును కంజర్ల విజయలక్ష్మి యాదవ్ సోమవారం బషీరాబాద్ మండల కేంద్రంలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య దాదాపు గంటపాటు సమావేశం కొనసాగింది. సమావేశంలో కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలపై చర్చించారు. పట్నం నుంచి పల్లె వరకు చేరుకుని నిరుపేదలకు సేవలందించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే నారాయణరావు ప్రశంసించారు.ముఖ్యంగా నిరుపేద మహిళల సంక్షేమం కోసం మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో విజయలక్ష్మి ఫౌండేషన్ చేపట్టే సేవా కార్యక్రమాలకు తన పూర్తి సహకారం, అండదండలు ఉంటాయని కంజర్ల విజయలక్ష్మి యాదవ్‌కు భరోసా ఇచ్చారు. సమాజ సేవలో ఇదే నిబద్ధతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నారాయణరావును కంజర్ల విజయలక్ష్మి ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే కంజర్ల విజవిజయలక్ష్మి నెత్తి మీద చేయి పెట్టి కంచర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ద్వారా ఇదేవిధంగా ముందుకు దూసుకు వెళ్లండని నేనున్నానని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రోహిత్ మహారాజ్, అక్బర్ బాబా, బిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ ఎఇ అనూష హఠాన్మరణం

**గుండెపోటుతో ఆసుపత్రిలో కన్నుమూత**

**సంతాపం ప్రకటించిన మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 3 ప్రజాజ్యోతి:** ఇబ్రహీంపట్నం మిషన్ భగీరథ ఎఇ అనూష (33) హఠాన్మరణం చెందారు. వనస్థలిపురంలోని వారి ఇంట్లో తీవ్రమైన గుండెపోటుతో కుప్పకూలిన అనూషను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. రెండు రోజులపాటు నగరంలోని కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆమె సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. మిషన్ భగీరథ ప్రాజెక్టులో ఇబ్రహీంపట్నం సహాయక ఇంజనీర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆమె అబ్దుల్లాపూర్ మెట్ అదనపు బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. అనూష కు భర్త, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. చిన్న వయసులోనే మంచి అధికారినిగా గుర్తింపు పొందిన అనూష ఆకస్మిక మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ కార్యక్రమం ప్రారంభం నుండి ఇబ్రహీంపట్నం ప్రాంతంలో ఆమె చాలా కష్టపడి పనిచేశారని వారు గుర్తు చేశారు. ఎఇ అనూష ఆకస్మిక మరణంతో ఇబ్రహీంపట్నంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# నారాయణ స్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుకలు

ముఖ్య అతిథులుగా విచ్చేసిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు

ఈ టెక్నో ఒలంపియాడ్ స్కూల్ జీఎం గోపాల్ రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 03(ప్రజాజ్యోతి)** విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన సేవాభావం, క్రమశిక్షణ, సమయపాలన వంటి విలువలను పెంపొందించేందుకు నారాయణ ఈ టెక్నో ఒ ఒలంపియాడ్ స్కూల్, వనస్థలిపురం శాఖలో సోమవారం నిర్వహించిన ఇన్వెస్టిచర్ సెరిమనీ ఘనంగా సాగింది. పాఠశాల విద్యార్థి నాయకత్వ వ్యవస్థకు ప్రతీకగా నిర్వహించిన ఈ వేడుకలో నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులు ఉత్సాహంగా బాధ్యతలు స్వీకరించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర్ రావు నూతన విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు ప్రదానం చేసి ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమకు అప్పగించిన బాధ్యతలను నిజాయితీతో, నిబద్ధతతో నిర్వహిస్తూ పాఠశాల ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ రావు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి దేశ నిర్మాతలు, నాయకత్వం అనేది పదవి కాదు.. బాధ్యత. క్రమశిక్షణ, సేవా దృక్పథం, దేశభక్తి, సమయపాలన, నిజాయితీ వంటి విలువలను విద్యార్థి దశ నుంచే అలవర్చుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు అని పేర్కొన్నారు.విద్యార్థి దశలో ఏర్పడే మంచి అలవాట్లే భవిష్యత్ విజయాలకు బలమైన పునాదిగా నిలుస్తాయని సూచించారు. అనంతరం జీఎం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నాయకత్వం అనేది హోదా కాదని సేవా భావంతో ముందుండి అందరిని కలుపుకొని నడిపించే లక్షణమే నిజమైన నాయకత్వం అని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం సామాజిక బాధ్యతలను అలవరచుకొని భావి భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. విద్యార్థులను విద్య క్రీడల్లో మాత్రమే ప్రోత్సహించడం కాకుండా నాయకత్వ లక్షణాలను అలవర్చేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం హేమాంబర్, ఆర్ఐ రవి ప్రసాద్, హైస్కూల్ కోఆర్డినేటర్ హెడ్ శివరంజని, ఈ-చాంప్స్ కోఆర్డినేటర్ హెడ్ మహేశ్వరి, ప్రిన్సిపాల్ భవాని, హైస్కూల్ కోఆర్డినేటర్



నరేష్, ఈ-చాంప్స్ కోఆర్డినేటర్ గాయత్రి, డీన్ రామలింగం, వైస్ ప్రిన్సిపాల్ సుమ పాల్గొని నూతన విద్యార్థి నాయకులను అభినందించారు. నాయకత్వ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతమైంది. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ముఖ్య అతిథులు, యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులందరికీ పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

# మాట నిలబెట్టుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం, బాక్స్ డ్రైవ్ అభివృద్ధి పనులకు కృషి




**ఉప్పల్,ఆగస్టు 3,(ప్రజాజ్యోతి):** హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లో జాన్సన్ గ్రామర్ స్కూల్ పరిసర ప్రాంతంలో ప్రతి చిన్న వర్షానికే నెలకొంటున్న ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. ఈ సమస్య పరిష్కారానికి సుమారు రూ.50 లక్షల ప్రతిపాదనలకు నిధులు మంజూరు కొరకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ తో కలిసి కోరడం జరిగింది దానికి కమిషనర్ అంగీకారం తెలియజేయడం జరిగింది శాంతి గార్డెన్స్ వెనుక భాగంలో ఉన్న బాక్స్ డ్రెయిన్ పూర్తిగా పూడికతో నిండిపోవడం తో వర్షపు నీరు సక్రమంగా ప్రవహించక, ప్రతి చిన్న వర్షానికే జాన్సన్ గ్రామర్ స్కూల్ పరిసర ప్రాంతంలో ముంపు సమస్య తీవ్రంగా ఏర్పడుతోంది.నాలా డీసిల్టింగ్ పనులు ఒకటిన్నర అడుగుల పైప్‌లైన్ నిర్మాణానికి సుమారు రూ.35 లక్షల ప్రతిపాదనలు సిద్ధంగా ఉండగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచన మేరకు ఒకటిన్నర అడుగుల పైప్‌కు బదులుగా రెండు అడుగుల వ్యాసం కలిగిన పైప్‌లైన్ ఏర్పాటు చేయడంతో పాటు, జాన్సన్ గ్రామర్ స్కూల్ ముందు ప్రత్యేకంగా వర్షపు నీటి లైన్ కూడా వేయనున్నారు ఈ ప్రతిపాదనలకు సంబంధించి వారం నుంచి పది రోజుల్లో నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ ప్రారంభమవు తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాపోటీలతో కొత్త ఉత్సాహం మానసిక ఉల్లాసం...

ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల భద్రతకు పోలీసుల విధులు

పోలీసుల కష్టానికి తగిన గుర్తింపునిచ్చేలా ప్రభుత్వం కృషి...

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి...

టీజీఎస్పీ మూడో బెటాలియన్‌లో ఇంటర్నల్ స్పోర్ట్స్ మీట్...

స్పోర్ట్స్ మీట్ తోపాటు అప్రోచ్ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే.

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 3 ప్రజాజ్యోతి:** నిరంతరం ఒత్తిడి, సవాళ్ల మధ్య సేవలందించే పోలీసుల జీవితంలో క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను నింపుతాయని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ప్రజల రక్షణ కోసం ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండే పోలీసులకు... క్రీడలు కేవలం వినోదమే కాకుండా, విధి నిర్వహణకు మరింత శక్తినిచ్చే ప్రేరణగా చెప్పారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని వినోభానగర్‌లో గల తెలంగాణ స్పెషల్ పోలీస్ మూడో బెటాలియన్ ఇంటర్నల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. ముందుగా, బెటాలియన్ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించిన ఎమ్మెల్యే.... కాగడా వెలిగించి, క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... వివిధ ప్రాంతాల నుంచి వచ్చి మూడో బెటాలియన్‌లో పనిచేస్తున్న సిబ్బంది అంతా ఇబ్రహీంపట్నం కుటుంబసభ్యులుగా పేర్కొన్నారు. వారికి ఎలాంటి కష్టమొచ్చినా తాను అండగా ఉంటానన్నారు. ఇక్కడ పనిచేస్తున్న వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానన్న




ఎమ్మెల్యే... హెచ్ఆర్ఏ అంశంపై ఇప్పటికే కలెక్టర్‌తో మాట్లాడినట్లు చెప్పారు. ప్రాణాలకు తెగించి ప్రజలకు భరోసాగా నిలిచే పోలీసులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. క్రీడాస్ఫూర్తితో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, మున్ముందు మరిన్ని ఈ తరహా కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. అప్రోచ్‌రోడ్ ప్రారంభించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి... హెచ్ఎండీఏ నిధులతో నాగన్‌పల్లి రోడ్ నుంచి బెటాలియన్ గేటు వరకు నిర్మించిన అప్రోచ్ రోడ్డును ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఇక్కడ అతిథి గృహంతో పాటు మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్న ఆయన.... కావాల్సిన సౌకర్యాలు తన దృష్టికి తెస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. రెండున్నరేళ్లలో 700కోట్లు రోడ్ల కోసమే తెచ్చానని ఆయన చెప్పారు. ?బెటాలియన్ అధికారులు అప్రోచ్ రోడ్డులో సెంటర్ లైటింగ్ అలాగే రోడ్డుకు ఇరువైపులా ఫుట్పాత్ ఏర్పాటు చేయాలని కోరారని, దీంతో హెచ్ఎండిఏ నుంచి నిధులు విడుదల చేయించి పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను కోరినట్లు తెలిపారు. కమాండెంట్ సయ్యద్ జమీల్ పాష మాట్లాడుతూ... సమాజం కోసం అనునిత్యం ప్రాణాలు పణంగా పెట్టి విధులు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని థర్డ్ బెటాలియన్ లో స్పోర్ట్స్ మీట్ 2026 ను స్థానిక ఎమ్మెల్యే మల్



రెడ్డి రంగారెడ్డి ఘనంగా ప్రారంభించారు. అలాగే గత సంవత్సరం నాగంపల్లి రోడ్డు నుంచి బెటాలియన్ ప్రాంతం వరకు రోడ్డు అప్రోచ్ రోడ్డు నిర్మించాలని కోరిన వెంటనే ఈ ఒక రోడ్డుని హెచ్ఎండిఏ నిధులతో అనతి కాలంలో నిర్మించడం జరిగిందని, ఈ యొక్క రోడ్డును సోమవారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని కమాండెంట్ తెలిపారు. ఎమ్మెల్యే రంగారెడ్డి పోలీసుల కు అండగా ఉంటానని, నియోజకవర్గంలో పోలీసులు తమ కుటుంబ సభ్యులుగా అభివర్ణించడం సంతోషకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు. అప్రోచ్ రోడ్డులో సెంటర్ లైటింగ్ అలాగే రోడ్డుకు విరువైపులా ఫుట్పాత్ ఏర్పాటు గురించి ఎమ్మెల్యేను అడగగానే అధికారులతో మాట్లాడి సాంక్షన్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో థర్డ్ బెటాలియన్ పోలీసు ఉన్నతాధికారులు ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథరెడ్డి, పిఐసి చైర్మన్ పాండురంగారెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్, మున్సిపల్ కౌన్సిలర్లు రాఘవేందర్, నీళ్ల భాను ఇందూరి శ్రీనివాస్, వర్త్య రామదాసు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, మంకాల దాసు, ముత్యాల రాజశేఖర్ రావు, ఏఎంసీ డైరెక్టర్ దొంతరమోని రాజు, తార్డు బెటాలియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ తల్లి బోనాల్లో భక్తిశ్రద్ధల వెల్లువ

సాంప్రదాయబద్ధంగా బోనం ఎత్తుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కుదుముల రజిత వెంకటేష్



**పరిగి, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలో ఆషాఢ మాసం సందర్భంగా సోమవారం నిర్వహించిన మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బోనాల ఊరేగింపు కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుదుముల రజిత వెంకటేష్ పాల్గొని ప్రత్యేకంగా నిలిచారు.మైసమ్మ తల్లి పట్ల తన భక్తిని చాటుతూ ఆమె సాంప్రదాయబద్ధంగా బోనం నెత్తిన ఎత్తుకుని ఊరేగింపులో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని పట్టణ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాంప్రదాయ వాద్యాలు, భక్తిగీతాల నడుమ సాగిన బోనాల వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా కొనసాగాయి.



# ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవ వేడుకలు

చౌడాపూర్ మండల ఎంపీడీవో సోమలింగం

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** ఆగస్టు 03 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి,కన్మాన్ కాల్వ,చౌడాపూర్ గ్రామాలలో సోమవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...తల్లిపాలు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన వరమని అన్నారు.ప్రసవం జరిగిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టించడం ఎంతో ముఖ్యమని,మూర్రు పాలు (కొలస్ట్రం) శిశువుకు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని వివరించారు.పుట్టిన తర్వాత తొలి ఆరు నెలల వరకు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,అనంతరం అనుబంధ ఆహారాన్ని ప్రారంభించి,రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని సూచించారు.బిడ్డ అనారోగ్యంగా ఉన్నప్పటికీ తల్లిపాలు ఇవ్వడం కొనసాగించాలని తెలిపారు.తల్లిపాలలో విటమిన్లు,ఖనిజాలు,శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు సమృద్ధిగా ఉంటాయని అన్నారు.తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని,ఒక రొమ్ములోని పాలు పూర్తిగా తాగిన తర్వాతే మరో రొమ్ము ఇవ్వాలని అవగాహన కల్పించారు.అలాగే ప్రసవం అనంతరం తల్లులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సోమలింగం, సినియర్ అసిస్టెంట్ శ్రీలత,చౌడాపూర్ పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్,ఐసీడీఎస్ సూపర్వైజర్స్ శివరాణి,చౌడాపూర్ సర్పంచ్ నవీన్ కుమార్,కన్మాన్ కాల్వ సర్పంచ్ కృష్ణవేణి రాజు,అంజిలమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు పి ఆర్ టి యు



అధ్యక్షుడు గులామ్,కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి,ఎంపీపీఎస్ కొత్తపల్లి దస్తయ్య,అంగన్‌వాడీ టీచర్స్ కల్పన, యాదబాయి, పుష్పమ్మ, అంజిలమ్మ, గ్రామ యువ నాయకుడు కొత్తపల్లి రఘు,గర్భిణీలు, బాలింతలు, తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు హాజరు ధ్రువపత్రాల పంపిణీ

ఉపాధ్యాయుల పారితోషికం త్వరలో బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తహసీల్దార్ వెంకటేశ్వరి హామీ



**పరిగి, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):** జనగణన-2027 తొలి దశ గృహ జాబితా విధులను నిర్వహించిన ఉపాధ్యాయులకు పరిగి గ్రామీణ చార్జి అధికారి, మండల తహసీల్దార్ శ్రీమతి వెంకటేశ్వరి హాజరు ధ్రువపత్రాలను అందజేశారు. పిఆర్టియూ ఉపాధ్యాయ సంఘం పరిగి మండల శాఖ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు.ఏఈ సందర్భంగా పిఆర్టియూ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు డి. బుగ్గయ్య, అధ్యక్షుడు ఎం.డి. ఉస్మాన్ అలీ, ప్రధాన కార్యదర్శి వి. రాకేష్‌లు తహసీల్దార్ వెంకటేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్షేత్ర శిక్షకుడు రాజేష్ రాథోడ్, సంఘ కార్యవర్గ సభ్యులు జైపాల్ రెడ్డి, ఎన్. నర్సింలు, కె. శ్రీనివాస్, భీమయ్య, ఆర్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ వెంకటేశ్వరి మాట్లాడుతూ, జనగణన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పారితోషికాన్ని త్వరలో వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు.

# కంజర్ల విజయలక్ష్మి యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

గర్భిణులకు విజయక్క మాతృశక్తి శ్రీమంత కానుకలు

గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పంపిణీ..

గ్రామీణ సేవలో దూసుకుపోతున్న విజయలక్ష్మి





బషీరాబాద్, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని మంతన్ గౌడ్ తాండా, కొర్విచెడ్, క్యాద్గిరతో పాటు పలు గ్రామాల్లో కంజర్ల విజయలక్ష్మి యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు శ్రీమంత కానుకలను అందజేశారు.ఈ సందర్భంగా కంజర్ల విజయలక్ష్మి యాదవ్ స్వయంగా ఇంటింటికీ వెళ్లి పెద్దింటి ఆడపడుచులా గర్భిణీ మహిళలను పలకరించి, శ్రీమంత కానుకలను అందించి వారి క్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు చేరువై గర్భిణీలకు అవసరమైన ప్రోత్సాహం, ఆప్యాయత అందించడం ఫౌండేషన్ సేవా కార్యక్రమాల ప్రత్యేకతగా నిలుస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా కొనసాగిస్తామని కంజర్ల విజయలక్ష్మి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంలో కొర్విచెడ్ సర్పంచ్ యువ నాయకుడు నవీన్ రెడ్డి ని కంజర్ల విజయలక్ష్మి శాల్వాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలోసర్పంచ్ యువ నాయకుడు నవీన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, అనసూయ బాయ్, ఉప సర్పంచ్ అనిల్ కుమార్, అనిల్ కుమార్ గౌడ్,వనమాల,బిచ్చిరెడ్డ, జగదీశ్వర్ షేక్ సైబన్, నందుగౌడ్, పాండు ,రాజు, వివిధ గ్రామాల గర్భిణీ మహిళలు, గ్రామ ప్రజలు, ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# “మిడ్ టౌన్” పై ఎందుకంత మమకారం

నోటీసులు ఇచ్చారు.. చర్యలు మరిచారు:
'మిడ్‌టౌన్' అక్రమ ప్రహరీపై అధికారుల మౌనం!
నిర్మాణ సమయంలోనే హెచ్చరిక పత్రాలు.. ఆపై నిమ్మకు నీరెత్తిన వైనం
పూర్తిస్థాయిలో వెలసిన అక్రమ గోడ.. చోద్యం చూస్తున్న యంత్రాంగం
పత్రికల్లో కథనాలు వచ్చినా ఉలుకూ పలుకూ లేని అధికారులు
బహిరంగ ప్లాట్ల అనుమతితో, సర్వ హంగుల సముదాయంగా మోసపూరిత ప్రచారం
మత్తులో అధికారులు? కొరడా ఝుళిపించే నాథుడే లేడా

**షాద్‌నగర్, ఆగస్టు 3 ( ప్రజా జ్యోతి )** ప్రత్యేక ప్రతినిధి సామాన్యుల సొంతింటి కలను కొల్లగొడుతూ, ప్రభుత్వ నిబంధనలను పాతాళానికి తొక్కుతూ షాద్‌నగర్ పరిధిలో సాగుతున్న 'మిడ్‌టౌన్' స్థిరాస్తి (రియల్ ఎస్టేట్) వ్యాపారుల అక్రమాల దందా దర్జాగా కొనసాగుతోంది. చట్టాలు, నిబంధనలు కేవలం సామాన్యులకే కానీ, బడా బాబులకు కాదన్నట్లుగా స్థానిక పురపాలక, పట్టణ ప్రణాళిక అధికారుల తీరు తీవ్ర విమర్శలపాలవుతోంది. ఒకవైపు ఆధారాలతో సహా పత్రికల్లో వరుస కథనాలు వస్తున్నా, అధికారుల్లో కనీస స్పందన కరువైంది. చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగం నిద్రమత్తులో జోగుతుండటంతో, అక్రమార్కుల ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది.

**నోటీసులు ఇచ్చారు.. చేతులు దులుపుకున్నారు!**

అసలు అధికారుల చిత్తశుద్ధి ఏపాటిదో చెప్పడానికి ఈ అక్రమ ప్రహరీ గోడ నిర్మాణ వ్యవహారమే నిలువెత్తు నిదర్శనం. 'మిడ్‌టౌన్' నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా ప్రహరీ గోడ నిర్మాణం మొదలుపెట్టిన సమయంలోనే, పురపాలక




అధికారులు వారికి నోటీసులు (హెచ్చరిక పత్రాలు) జారీ చేశారు. తక్షణమే నిర్మాణం ఆపాలని ఆదేశాలు ఇచ్చారు. కానీ, ఆ తర్వాత ఆ వ్యవహారాన్ని పూర్తిగా గాలికొదిలేశారు. అధికారుల కళ్లెదుటే, చట్టవిరుద్ధంగా భారీ గోడ నిర్మాణం రోజుల తరబడి సాగి పూర్తయినా ఎవరూ అడ్డుకోలేదు.
అంటే, కేవలం కాగితాల మీద హెచ్చరికలు ఇచ్చి తాము పని చేస్తున్నామని పై అధికారులను నమ్మించడానికి మాత్రమే ఈ నాటకం ఆడారా? కళ్లెదుటే గోడ పూర్తవుతున్నా ఎందుకు నిలువరించలేదు? ఈ వ్యవహారం వెనుక భారీ స్థాయిలోనే నజరానాలు చేతులు మారాయన్న ఆరోపణలకు అధికారులు ఏం సమాధానం చెబుతారు?

**కథనాలు వచ్చినా కదలని యంత్రాంగం..**

ఈ మహా మోసంపై పత్రికల్లో సాక్ష్యాధారాలతో కథనాలు ప్రచురితమైన తర్వాత కూడా అధికారుల్లో కనీస కదలిక లేదు. “మేము ఇంతే.. మాకు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు” అన్నట్లుగా స్థిరాస్తి వ్యాపారులు దర్జాగా వ్యవహరిస్తున్నారు. సామాన్యుడు తన సొంత స్థలంలో చిన్న రేకుల షెడ్డు వేసుకుంటే నిబంధనల పేరుతో యంత్రాలతో వెళ్లి కూల్చేసే అధికారులు, ఇంత పెద్ద అక్రమ ప్రహరీ గోడ కళ్లెదుటే దర్శనమిస్తున్నా కనీసం ఆ ప్రాంతాన్ని పరిశీలించే సాహసం కూడా ఎందుకు చేయడం లేదు? చర్యలు శూన్యం అన్నట్లుగా మున్సిపల్ అధికారుల తీరు ఉండటం వ్యవస్థపై తీవ్ర అనుమానాలను రేకెత్తిస్తోంది.

**అనుమతులు ఒకదానికి.. ప్రచారం మరొకదానికి**

మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్‌ఎండీఏ) నిబంధనల ప్రకారం ఇది కేవలం బహిరంగ ప్లాట్ల (ఓపెన్ ప్లాట్స్) ప్రాజెక్టు మాత్రమే.




నిబంధనల ప్రకారం పొరుగు రైతుల పొలాలకు దారి వదలాలి, చుట్టూ ఎలాంటి ప్రహరీ గోడ నిర్మించకూడదు. కానీ, కొనుగోలుదారుల కళ్లుగప్పి, దీనిని సకల సదుపాయాలున్న ప్రత్యేక సముదాయంగా (గేటెడ్ కమ్యూనిటీగా) రంగుల కరపత్రాలతో ప్రచారం చేస్తున్నారు. మురుగునీటి శుద్ధి కేంద్రం, వ్యర్థాల నిర్వహణ వంటి ప్రాథమిక సదుపాయాలు ఏర్పాటు చేయకుండానే, ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుములు ఎగ్గొట్టి, ప్రజల నుంచి మాత్రం అదనపు డబ్బులు దండుకుంటున్నారు.

**జిల్లా కలెక్టర్ స్పందించాలి.. చర్యలు తీసుకోవాలి!**

ప్రజలను నిలువునా దోచుకుంటున్న ఈ 'మిడ్‌టౌన్' మోసగాళ్లపై, వారి అక్రమాలకు వంతపాడుతున్న స్థానిక అధికారులపై ఉన్నతాధికారులు తక్షణమే కొరడా ఝుళిపించాలి. జిల్లా కలెక్టర్ మరియు ఉన్నత స్థాయి అధికారులు నేరుగా జోక్యం చేసుకుని, తూతూ మంత్రంగా ఇచ్చిన నోటీసుల వ్యవహారంపై విచారణ చేపట్టాలి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఆ అక్రమ ప్రహరీ గోడను తక్షణమే నేలమట్టం చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేదంటే చట్టాలపై, ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజలకు ఉన్న నమ్మకం పూర్తిగా సన్నగిల్లే ప్రమాదం ఉంది. అమాయక కొనుగోలుదారులు కూడా మోసపూరిత కరపత్రాలు చూసి కాకుండా, ప్రభుత్వ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తమ కష్టార్జితాన్ని పెట్టుబడిగా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు

# బ్రిక్స్ అవినీతి నిరోధక కార్యాచరణ బృందం రెండో సమావేశానికి ఆతిథ్యమిస్తున్న భారత్

బ్రిక్స్‌కు అధ్యక్షత వహిస్తున్న భారత్ సారథ్యంలో హైదరాబాద్‌లో సమావేశం

**శేరిలింగంపల్లి, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):** బ్రిక్స్ అవినీతి నిరోధక కార్యాచరణ బృందం (ఏసీడబ్ల్యూజీ) రెండో సమావేశానికీ, ఆస్తుల రికవరీపై బ్రిక్స్ నిపుణుల నెట్‌వర్క్ రెండో సమావేశానికీ భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని సిబ్బంది, శిక్షణ విభాగం (డీవోపీటీ) ఆతిథ్యమివ్వనుంది. బ్రిక్స్--2026కు భారత్ అధ్యక్షత వహిస్తున్న నేపథ్యంలో 2026 ఆగస్టు 4, 5 తేదీల్లో తెలంగాణలోని హైదరాబాద్‌లో ఈ కార్యక్రమం జరుగుతుంది. భారత్ అధ్యక్షత వహిస్తున్న బ్రిక్స్ ఇతివృత్తమైన స్థిరత్వం, ఆవిష్కరణ,సహకారం,సుస్థిరత కోసం నిర్మాణం స్ఫూర్తిగా ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని సిబ్బంది,శిక్షణ విభాగం కార్యదర్శి రచనా షా ప్రారంభిస్తారు. బ్రిక్స్ సభ్యదేశాల ప్రతినిధులతో పాటుగా సీనియర్ విధాన రూపకర్తలు,నిపుణులు,ప్రాక్టీషనర్లు,అవినీతి నిరోధక,లా ఎన్ఫోర్స్‌మెంట్ సంస్థల ప్రతినిధులు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. 2026 జూన్ 2,3 తేదీల్లో వర్చువల్‌గా జరిగిన బ్రిక్స్ అవినీతి నిరోధక కార్యాచరణ బృందం మొదటి సమావేశం ఫలితాల ఆధారంగా హైదరాబాద్ సమావేశం జరుగుతోంది. ఆస్తుల రికవరీ, సీమాంతర అవినీతిని ఎదుర్కోవడం, పాలనలో పారదర్శకతనూ, జవాబుదారీతనాన్నీ పెంపొందించడంలో అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడంపై బ్రిక్స్ సభ్యదేశాలు చర్చిస్తాయి. ఫిన్‌టెక్, డిజిటల్ ఆస్తులు, అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ఆర్థిక సాధనాల నుంచి ఉత్పన్నమయ్యే అవినీతి సంబంధిత ప్రమాదాలను నివారించడంలో,ఎదుర్కోవడంలో అనుభవాలనూ,ఉత్తమ పద్ధతులనూ పంచుకోవడం. ఆవిష్కరణ, సాంకేతిక ఆధారిత వ్యవస్థల ద్వారా నైతిక పరిపాలన” అనే అంశంపై 2026 ఆగస్టు 5న ఓ ప్రత్యేక అనుబంధ కార్యక్రమం కూడా నిర్వహిస్తారు. డిజిటల్ ప్రభుత్వ కొనుగోళ్ల వ్యవస్థ, పౌర భాగస్వామ్యం, పారదర్శకత, జవాబుదారీతనం, పరిపాలనలో నిజాయతీని బలోపేతం చేయడానికి ఆవిష్కరణాత్మక విధానాలతో సహా సాంకేతిక ఆధారిత పరిపాలనపై తమ అనుభవాలను పంచుకోవడానికి బ్రిక్స్ సభ్యులకు వేదికగా ఈ అనుబంధ కార్యక్రమం నిలుస్తుంది. చర్చలు, అనుభవాలను పంచుకోవడం, సహకార కార్యక్రమాల ద్వారా బ్రిక్స్ దేశాల మధ్య ఆచరణాత్మక సహకారాన్ని ప్రోత్సహించాలనే భారత్ చిత్తశుద్ధిని హైదరాబాద్ సమావేశం తెలియజేస్తోంది. బ్రిక్స్‌కు అధ్యక్షత వహిస్తున్న భారత్ నేతృత్వంలో జరిగే చివరి సమావేశం కావడంతో ఈ అవినీతి నిరోధక కార్యాచరణ బృంద సమావేశం ఈ ఏడాదిలో సాధించిన పురోగతిని పటిష్టం చేస్తుందని భావిస్తున్నారు. అలాగే ఆస్తుల రికవరీ, సీమాంతర అవినీతిని నిరోధించడం, సాంకేతిక ఆధారిత పరిపాలన, సంస్థాగత సామర్థ్య నిర్మాణంలో బ్రిక్స్ సభ్య దేశాల మధ్య స్థిరమైన సహకారానికి పునాది వేస్తుందని అంచనా వేస్తున్నారు.

# ఫీజుల బకాయిల విడుదలలో జాప్యం సరికాదు: బీజేవైఎం

ఫీజులు బకాయి -- బీజేపీ లడాయి”
కార్యక్రమంతో ప్రభుత్వానికి హెచ్చరిక
విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపాటు
పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్
స్పందన లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉద్ధృతం చేస్తామని బీజేవైఎం హెచ్చరిక

**మొయినాబాద్ : ఆగస్టు 03 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో సోమవారం మొయినాబాద్‌లోని జేబీఐఈటీ కళాశాలలో ఫీజులు బకాయి బీజేపీ లడాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్ ముఖ్య అతిథులుగా




హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదలలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. ఫీజులు చెల్లించలేక పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పెండింగ్ బకాయిల కారణంగా ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని, ప్రభుత్వం తక్షణమే అన్ని బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు



న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యను హక్కుగా భావించి విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ, బీజేవైఎం నిరంతరం పోరాటం చేస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నంద కిషోర్, చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జ్ షాపురం శ్రీకాంత్, మేకగూడెం మహేశ్, వినోద్, ఎల్లేష్, వికాస్, సాయి, విఘ్నేష్, శ్రీధర్, త్రినిథ్‌తో పాటు పలువురు బీజేవైఎం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

# శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన మహా శిబిరం




**బషీరాబాద్ ఆగస్టు 3 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు డా. శ్రీశైలం, వైస్ ప్రెసిడెంట్ డా. అంజనేయులు, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు మరియు ఇతర ట్రస్ట్ సభ్యులు మరియు నీళ్లపల్లి గ్రామ సర్పంచ్ పి. వేణుగోపాల్ రెడ్డి ,ఉప సర్పంచ్, జలాల్‌పూర్ గ్రామ సర్పంచ్ కృష్ణ , గ్రామ పెద్దల సహకారంతో ఈ మహా రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది అన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి రక్తదాతకు, అలాగే కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి సభ్యునికి మన ట్రస్ట్ తరఫున పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు ,రక్తదానం చేసిన రక్తదాతలు:పి. వెంకటగోపాల్ రెడ్డి,వి. గురు ప్రసాద్, డా. శ్రీశైలం,ఎస్. వెంకట్ నాయక్, ఎం.డి. మహబూబ,టి. నరేష్ కుమార్, టి. మహేష్.చంద్రకాంత్ రెడ్డి,ఎం.జగదీష్ వి.శివ ప్రసాద్,ఎం.డి. పాషా బి. మోహన్,వి. శ్రీశైలం డి. శ్రీకాంత్, డి. నరేష్,ఎస్.సంజీవ పైన పేర్లు తెలిపిన దాతలు కాకుండా ఎంతోమంది ట్రస్ట్ సభ్యులు మరియు చిన్న పెద్ద అని భేదాలు లేకుండా గ్రామ యువకులు చాలామంది కూడా సహకరించారు వారి సహకారంతోనే అనుకున్న దాని కంటే కూడా కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించడం జరిగింది. మీ అందరి సహకారం ఇలాగే ఉంటే భవిష్యత్తులో ఇంతకంటే గొప్ప గొప్ప కార్యక్రమాలునిర్వహించగలమని నమ్మకాన్ని పెంపొందించారు, మీరు అందించిన సహకారం ఇచ్చిన సమయం వల్ల ఈ కార్యక్రమాన్ని అమూల్యంగా మార్చారు ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ మరోసారి ధన్యవాదాలు అని అన్నారు శ్రీ ఏకాంబరీ రామలింగేశ్వర ఆలయ ట్రస్ట్.

# పోచమ్మ తల్లి బోనాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

గంగపుత్ర సంఘం తొట్టెల ఊరేగింపులో సందడి -- అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు



**పరిగి, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలో సోమవారం పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన గంగపుత్ర సంఘం తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తొట్టెల ఊరేగింపు పట్టణ ప్రధాన వీధుల గుండా వైభవంగా సాగింది. డప్పు వాయిద్యాలు, సాంప్రదాయ కళారూపాలు, భక్తుల జైజై ధ్వానాలతో పరిగి పట్టణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. మహిళలు బోనాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించగా, యువకులు ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలంతా ఐక్యంగా జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, గంగపుత్ర సంఘం ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు, భక్తులు అలాగే పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక

మాదిగలు అన్ని రంగాల్లో ముందుండాలి
ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కోడిగంటి మల్లికార్జున మాదిగ






**బంట్వారం ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):** బంట్వారం మండల కేంద్రంలోని సోమవారం పిఎసిఎస్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడానికి మండల కమిటీ అధ్యక్షుడినీ కార్యవర్గాన్ని నియమించినట్లు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కోడిగంటి మల్లికార్జున మాదిగ, బంట్వారం మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి బార్వాది భారత్ మాదిగ పేర్కొన్నారు, ఎమ్మార్పీఎస్ నూతన మండల అధ్యక్షునిగా బి ప్రవీణ్ మాదిగ ఉపాధ్యక్షుడిగా ప్రేమ్ కుమార్ మాదిగ నియామకం ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కోడిగంటి మల్లికార్జున మాదిగ మాట్లాడుతూ,,, మాదిగ జాతి హక్కుల కోసం మాదిగలు అన్ని రంగాల్లో ముందుకు రావాలంటే జాతి సంఘటితం అవ్వాలని విద్య ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని జాతిని మరింత ముందుకు తీసుకురావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అశేషమైన కృషి చేస్తున్నారని అన్నారు, బంట్వారం మండల వ్యాప్తంగా ఎవరికి అన్యాయం జరిగిన వారి పక్షాన ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిలబడుతుందని పిలుపునిచ్చారు, అనంతరం మండల అధ్యక్షునికి నియామక పత్రాన్ని అందించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గోపాల్ మాదిగ, సుధాకర్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ, లక్ష్మన్న మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే పోషకాహారం రోగనిరోధక శక్తి

సూపర్వైజర్ తులసి

తల్లిపాల ఆవశ్యకతపై తల్లులకు అవగాహన



**యాచారం, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):** తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సోమవారం కొత్తపల్లిలో అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ తులసి ఆధ్వర్యంలో తల్లిపాల ఆవశ్యకతపై తల్లులకు గర్భిణీలకు అవగాహన కల్పించారు. తల్లిపాలలో అన్ని రకాల పోషకాలు కలిగి ఉంటాయని చెప్పారు. శిశువులకు ఇచ్చే ముర్రుపాలతో మొదటిగా టీకా నిరోధక శక్తి పెంచడంతోపాటు రోగాలు రాకుండా కాపాడుతుందన్నారు. మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని నీరు, తేనె, ఇతర గేదె పాలు బిడ్డలకు ఇవ్వొద్దన్నారు. తల్లిపాల ద్వారా ప్రాణాంతకమైన వ్యాధుల బారి నుంచి శిశువులను కాపాడుకోవచ్చన్నారు. శిశువులకు కావలసిన పోషకాహారం, రోగనిరోధక శక్తి తల్లిపాల ద్వారానే అందుతాయన్నారు. వారోత్సవాలు ఈ నెల 1 నుంచి 8 వరకు జరగనున్నాయన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం హంసమ్మ, ఆశా వర్కర్ జంగమ్మ, అంగన్వాడి సిబ్బంది, తల్లులు పాల్గొన్నారు.

# రూ. 2.50 లక్షల విలువ బెల్లం పట్టివేత

హైదరాబాద్ నుంచి దేవరకొండ ప్రాంతానికి వెళ్తున్న వాహనాన్ని పట్టుకున్న ఎస్టిఎఫ్ బీ టీం.
వాహనంతో పాటు ఇద్దరిపై కేసు నమోదు.



**శేరిలింగంపల్లి,ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):** హైదరాబాదు నుంచి వ్యాన్లో నాటు నాటు సారా తయారీ కోసం అక్రమంగా తరలిస్తున్న బెల్లాన్ని, ఆలమును ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ బీ టీం ఎస్సై బాలరాజు సిబ్బంది కలిసి పట్టుకున్నారు. వాహనంలో 2250 కేజీల బెల్లం, 250 కేజీల ఆదం ను స్వాధీనం చేసుకున్నారు.పట్టుకున్న బెల్లం ఆలం విలువ రూ. 2. 50 లక్షల విలువ ఉంటుందని అంచనా వేశారు.ఈ కేసులో పలుమార్లు బెల్లం రవాణా లో నిందితులుగా ఉన్న ఇద్దరు తిరిగి మరోసారి పట్టుబడ్డారు.ఈ కేసులో ఆంగోతు తరుణ్, పత్లావత్ లాల్ కృష్ణ అనే ఇద్దరు దేవరకొండ ప్రాంతానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు.వీరిపై గతంలో పలు కేసులు జరిమానాలు ఉన్న సంఘటనలు కూడా ఉన్నాయి.

# చెడు అలవాట్లకు దూరంగా ఉండండి

డ్రగ్స్ నిర్మూలన విద్యార్థులతోనే సాధ్యం

యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో అవగాహన




హైదరాబాద్ ప్రతి విద్యార్థి చెడు అలవాట్లకు దూరమైతేనే ఉన్నత శిఖరాలకు చేరుకొని ఉన్నత లక్ష్యాలు సాధిస్తారని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి అన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ మరియు తెలంగాణ ఈగల్ పోలీస్ ఆధ్వర్యంలో మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ నిర్ములనపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ మహమ్మారికి అలవాటు పడితే బంగారు జీవితం నాశనం అవుతుందన్నారు. జీవితాలను నాశనం చేసే ఒక మహమ్మారి అని దానిని అదిలోనే తుంచి వేయాలన్నారు. డ్రగ్స్ లేని సమాజం విద్యార్థులతోనే సాధ్యమని, మీ చుట్టు ప్రక్కల కాని, మీ ప్రాంతంలో కాని డ్రగ్స్ వాడినట్లు అనుమానం వస్తే 1908 నంబర్ కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. కొన్నె దేవేందర్ మాట్లాడుతూ మీరు ఒక గొప్ప ఆశయం పెట్టుకొని ముందుకు పోవాలని, డ్రగ్స్, ర్యాగింగ్ కు బానిసలుగా మారి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్-ఫ్రీ తెలంగాణ, డ్రగ్-ఫ్రీ భారత్ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులచే డ్రగ్స్ రహిత సమాజం కోసం నేను సైతం ముందుంటానని ప్రతిజ్ఞ చేపించారు. డ్రగ్స్ వాడితే జరిగే అనర్థాలపై మొబైల్ వ్యాన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ బృందం అక్షయ్, అన్సారీ, విక్రమ్, వంశీకృష్ణ, కోమటి రమేష్ బాబు, రాగి స్వప్న, రాజమ్మద్, రాజేష్ బత్తిని, గిరి పోతరాజు, వేణు, ప్రిన్సిపాల్ అరుణ కుమారి, మొబైల్ వ్యాన్ టీం హెడ్ కానిస్టేబుల్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన బర్క వేదశ్రీ

డిస్ట్రిక్ట్ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ స్టేట్కు సెలక్ట్



**షాబాద్ ఆగస్టు 3 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు నవజీవన్ సీబీఎస్ఈ విద్యార్థుల ఎంపిక గౌతమ్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో, తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెలక్షన్ గేమ్స్‌లో భాగంగా ఆగస్టు 2, 2026న నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో నవజీవన్ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థుల్లో బర్క వేదశ్రీ అండర్ 26 కేజీల విభాగం , పీ. అన్విక అండర్ 18 కేజీల విభాగం , భాను అండర్20 కేజీల విభాగం , పీ. సహస్ర అండర్ 21 కేజీల విభాగం ఉన్నారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ పోటీలను మాస్టర్ వి. విగ్నేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# సైబరాబాద్ కమిషనరేట్ లో డయల్-100 ఫిర్యాదును నిర్లక్ష్యం చేసిన

హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్

**శేరిలింగంపల్లి,ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):** అత్యవసర డయల్-100 ఫిర్యాదును పట్టించుకోకుండా విధుల్లో నిర్లక్ష్యం వహించిన రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ యూనస్ (హెచ్‌సీ-661)ను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.యం.రమేష్ సస్పెండ్ చేశారు.ఆగస్టు 1 అర్ధరాత్రి గచ్చిబౌలి ఐకియా సమీపంలో జరిగిన రెండు కార్లు ఢీకొన్న ఘటనలో బాధితుడు డయల్-100కు రెండు సార్లు ఫోన్ చేసి పోలీసు సహాయం కోరాడు. ఇన్‌చార్జిగా ఉన్న హెచ్‌సీ సయ్యద్ యూనస్ సంఘటనా స్థలానికి వెళ్లకుండా కాలర్ వల్ల ఇబ్బంది అంటూ రెండు ఫిర్యాదులను మూసివేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటన పై సయ్యద్ యూనస్‌ను సైబరాబాద్ సిపి తక్షణమే సస్పెండ్ చేశారు.శాఖాపరమైన విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని సైబరాబాద్ సిపి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పరామం లో హ్యాండ్లూమ్ ఎక్సపోజ్ 1నుండి 10 ఆగష్టు వరకు






**ఉప్పల్,ఆగస్ట్ 3,(ప్రజాజ్యోతి)** ఉప్పల్ మినీ శిల్పారామం లో హ్యాండ్లూమ్ ఎక్స్పో సందర్భం గా సోమవారం దివ్య కోల్పుర్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, బ్రహ్మాంజలి, మూషిక వాహన, అదివో అల్లదిగో, ముద్దుగారే యశోద, పరమపురుషుడు, జతిస్వరం మొదలైన అంశాలను కళాకారులూ ధ్రువిత,తీర్థ,తాన్విహ,దివిజ, ఇషా,మేదిని,ఆరాధ్య,నైనికా రావు ధృతి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. హ్యాండ్లూమ్ ఎక్స్పో లో చేనేత చీరలు కొనడానికి మహిళలు ఎంతగానో ఆసక్తి చూపిస్తున్నారు.

# కాసు సీతమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి





**తలకొండపల్లి,ఆగస్టు 03 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి కాసు సీతమ్మ వయోభారంతో సోమవారం తుదిశ్వాస విడిచారు.ఈ విషాద వార్త తెలుసుకున్న కాంగ్రెస్ శ్రేణులు,ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నివాళు లర్పించారు. సోమవారం తలకొండపల్లి మండల కేంద్రంలోని రామకృష్ణాపురంలో శ్రీనివాస్ రెడ్డి నివాసానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చేరుకొని కాసు సీతమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు.అనంతరం కాసు శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కష్ట సమయంలో కాసు శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.సీతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.నివాళులర్పించిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు షాద్ నగర్ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,తలకొండపల్లి సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవ రెడ్డి,డీసీసీ ప్రధాన కార్యదర్శి డి.రఘురాములు,ఎఎంసి డైరెక్టర్ అంజయ్య గుప్తా,సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు శేఖర్ యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి,గుజ్జుల మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భగవాన్ రెడ్డి,దోమ మోహన్ రెడ్డి,పయ్యావుల రమేష్ యాదవ్,అవ్వంచ నర్సింహారెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ సర్పంచులు,ఏఎంసి డైరెక్టర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొని సంతాపం తెలిపారు.

# భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఆగస్టు3,(ప్రజాజ్యోతి):** హెచ్ఎంటి నగర్ డివిజన్‌లో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరో కీలక అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. హెచ్ఎంటి నగర్ డివిజన్‌లోని జాన్సన్ గ్రామర్ స్కూల్ ముందు వీధితో పాటు ఇందిరానగర్ వీధి నెంబర్--3లో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భూమి పూజ నిర్వహించి పనులను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం కల్పించడం, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే తమ లక్ష్యమని తెలిపారు. అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,డీజీఎం వేణుగోపాల్, మేనేజర్ రోహిత్ తో పాటు స్థానిక ప్రజలు, బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ లో అందరు భాగస్వాములే

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

సంకేపల్లిగూడ గ్రామ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య

ఇంకుడు గుంత నిర్మాణ పనులకు శంకుస్థాపన



**షాబాద్ ఆగస్టు 3 (ప్రజాజ్యోతి )** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ లో భాగస్వాములు కావాలని సంకేపల్లిగూడ గ్రామ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య పేర్కొన్నారు. సోమవారం గ్రామంలో గల నర్సరీ వద్ద ఇంటింటికి ఆరు మొక్కలను అందజేశారు. అదేవిధంగా ఓ ఇంటి వద్ద ఇంకుడు గుంత నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. చెట్ల సంఖ్య తగ్గడం, అడువుల శాతం తక్కువగా ఉండటం కూడా వర్షాల లేమికి కారణమని వివరించారు. వేసవి లో ఎండ తీవ్రతను తట్టుకోవాలంటే ఈ సీజన్ లో మొక్కలు విరివిగా నాటాలని సూచించారు. ఎన్నినో పరిస్థితుల నుంచి గట్టెక్కెందుకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. తద్వారా భూ గర్భ జలాలను కాపాడుకున్నవారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, ఉప సర్పంచ్ ప్రభాకర్, వార్డు సభ్యులు సత్తయ్య, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 16 లోపు ఈ- కేవైసీ తప్పనిసరి!




**శేరిలింగంపల్లి,ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):** భారతదేశంలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ విషయంలో అనేక కొత్త నిబంధ నలు చోటుచేసుకు న్నాయి,బుకింగ్ నియమాల నుండి సిలిండర్ డెలివరీ నియమాల వరకు అన్ని మారిపోయా యి వాణిజ్య గృహ వినియోగ సిలిండర్ల ధరలు రెండుసార్లు పెరిగాయి,ఈ నేపథ్యంలోనే ఈ -కేవైసీకి సంబంధించి ఒక కొత్త నియమం నిర్దేశించారు.గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతి కుటుంబం ఈ నెల 16 లోగా తప్పని సరిగా ఈ-కేవైసీ పూర్తిచేయాలని చమురు మార్కెటింగ్ సంస్థలు నిబంధన విధించడంతో వినియోగదారులు ఉరుకులు పరుగులు పెడుతున్నారు.గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూలో నిలబడే తిప్పలు తప్పించేం దుకు డెలివరీ సిబ్బం ది ద్వారా ఇంటి వద్ద కే ఈ-కేవైసీ సౌకర్యా న్ని అందుబాటులోకి తెచ్చినా.. ఇతర సమస్యలు వారిని వెంటాడుతున్నాయి.గ్యాస్ కనెక్షన్‌దారు విదేశాల్లో ఉండటం,మరణించడం, వృద్ధుల వేలిముద్రలు పడకపోవడంతోపాటు... ఆధార్, గ్యాస్ వివరా ల్లో తేడాలు, ఒకే కుటుంబంలో రెండు కనెక్షన్లు ఉండటం వంటి సమస్యలకు సరైన పరిష్కారం లభించక పోవడంతో అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతు న్నాయి. ఇటీవల అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ పరిస్థితుల ప్రభావం ఇంధన మార్కెట్‌పై పడటంతో ఎల్పీజీ సరఫరాపై ఒత్తిడి ఏర్పడింది. దీంతో రాష్ట్రంలోనూ సరఫరా ఆలస్యం, బుకింగ్ డెలివరీ మధ్య తీవ్ర జాప్యం జరిగేది.ఈ నేపథ్యం లో అందుబాటులో ఉన్న ఎల్పీజీని నిజ మైన గృహ వినియో గదారులకే అందించ డంతోపాటు బోగస్,డూప్లికేట్, దీర్ఘకాలం గా వినియోగంలో లేని కనెక్షన్లను గుర్తిం చి తొలగించడంపై చమురు సంస్థలు దృష్టి పెట్టాయి.వినియోగదారు ఆధార్, బయోమెట్రిక్ వివరాలను అనుసం ధానం చేయడం ద్వారా.. అసలు లబ్ధి దారును గుర్తించేం దుకు ఈ-కేవైసీని విస్తృతంగా అమలు చేస్తున్నాయి.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో డిగ్రీ అడ్మిషన్ల కోసం మరో అవకాశం.


స్పెషల్ డ్రైవ్ ఫేజ్ ద్వారా ఆగష్టు 11వరకు అడ్మిషన్లు




**ఉప్పల్,ఆగస్ట్ 3,(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో డిగ్రీ ప్రవేశాల కోసం దోస్త్ ప్రత్యేక డ్రైవ్ దశ ప్రకటన వెలుబడింది. ఇంటర్మీడియట్ లో బైపిసి, ఎంపిసి తో చదివిన విద్యార్థులను వెంటనే నమోదు/రిజిస్ట్రేషన్ చేసుకోవలసిందిగా ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ కోరారు. దోస్త్ కన్వీనర్ జె.విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ ప్రవేశాలకోసం నమోదుకు ఆగష్టు 11 చివరితేదీ కాగా, వెబ్ ఆప్షన్ల కు ఆగష్టు 12 చివరితేదీ అన్నారు. సీట్ల కేటాయింపు ఆగష్టు 14న జరుగుతుందని అన్నారు. ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ మరియు కళాశాలలో సర్టిఫికేట్ వెరిఫికేషన్ కు ఆగష్టు 18 చివరితేదీ అని తెలిపారు. అన్ని రకాల సహాయం కోసం కళాశాల కార్యాలయాన్ని సందర్శించవచ్చనీ, 8686939844, 8985927019 లను సంప్రదించవచ్చని తెలియజేశారు. కళాశాల దోస్త్ కోడ్ 12816 అని తెలిపారు.

# ప్రజావాణిలో 24 వినతులు స్వీకరణ, ప్రతి సమస్యకు సత్వర పరిష్కారమే ఎంఎంసీ లక్ష్యం

**ఉప్పల్,ఆగస్టు3,(ప్రజాజ్యోతి)** ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 24 వినతుల స్వీకరణ ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాలకు అత్యధికంగా 10 చొప్పున దరఖాస్తులు
రెవెన్యూ, 2,
ఎలక్ట్రికల్ 1,
అడ్మినిస్ట్రేషన్ 1,
ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖలకు పంపించి సత్వర పరిష్కారానికి ఆదేశాలు, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ పౌర సమస్యలకు సంబంధించిన మొత్తం 24 వినతులు స్వీకరించబడ్డాయి. ప్రజల నుంచి అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. శాఖల వారీగా ఇంజినీరింగ్ విభాగానికి 10, టౌన్ ప్లానింగ్ విభాగానికి 10, రెవెన్యూ




విభాగానికి 2, ఎలక్ట్రికల్ విభాగానికి 1, అడ్మినిస్ట్రేషన్ విభాగానికి 1 వినతి అందింది. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యం తో పరిగణించి, నిర్ణీత గడువులో పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబు దారీతనం, వేగవంతమైన స్పందన ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ప్రజల సమస్యల పరిష్కారమే పరిపాలనలో అత్యున్నత ప్రాధాన్యత అనే లక్ష్యంతో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రజావాణి ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ, పౌర సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

# బీఆర్ఎస్ లోకి భారీగా వలసలు బొబ్బ నవతారెడ్డి

**రోజురోజుకూ పుంజుకుంటున్న గులాబీ పార్టీ బలం**

**కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మాదాపూర్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు మదనాచారి**

శేరిలింగంపల్లి, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఇతర పార్టీలు పై వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో.. బీఆర్ఎస్ పార్టీకి అనూహ్యంగా బలం పెరుగుతోంది. క్షేత్రస్థాయిలో చోటుచేసుకుంటున్న పరిణామాలతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు ఒక్కొక్కరుగా గులాబీ గూటికి క్యూ కడుతున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు జోరందుకున్నాయి. తాజాగా మాదాపూర్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు మదనాచారి సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.



**కేటీఆర్ చేతుల మీదుగా..**

కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అండదండలతో,బొబ్బ నవత రెడ్డి సహకారం తో,శ్రీనివాస్ గౌడ్ కార్తిక్ ఆధ్వర్యంలో మాదాపూర్ బీ. జే. పి మాజీ అధ్యక్షుడు మదనాచారి గులాబీ తీర్థం పుచ్చుకున్నారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) స్వయంగా ఆయనకు బీఆర్ఎస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నాయకులంతా సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా కే. టీ. ఆర్ సూసించారు.ఈ చేరికల కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ నాయకులు లక్ష్మణ్, నరేందర్ రెడ్డి, అభినంద్,తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో విద్యా రంగంతో అనుసంధానం మరింత బలోపేతం దిశగా పెగా

**కొత్త, విస్తరించిన విశ్వవిద్యాలయ భాగస్వామ్యాలతో ముందడుగు**

**పరిశ్రమకు, భవిష్యత్తుకు తగిన ప్రతిభను అందించాలన్న పెగా లక్ష్యానికి వేము టెక్నికల్ యూనివర్సిటీ**

**శేరిలింగంపల్లి,ఆగస్టు03 (ప్రజాజ్యోతి):** కృత్రిమ మేధ సాఫ్ట్‌వేర్‌ను అందించే పెగాసిస్టమ్స్ ఇన్‌కార్పొరేషన్ 'పెగాఇన్నోవేట్' వేదికగా 'యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్' కింద కొత్త విశ్వవిద్యాలయ భాగస్వామ్యాలను, ఉన్న బంధాల విస్తరణను ప్రకటించింది.ఏజెంటిక్ ఏఐ, ఇంటెలిజెంట్ ఆటోమేషన్ రంగాల పని తీరును పూర్తిగా మారుస్తున్న తరుణంలో పెగా ఈ నైపుణ్యాలను ఇంజనీరింగ్ విద్యలోనే భాగం చేస్తోంది. ఇప్పటికే 23 విశ్వవిద్యాలయాలు ఈ ప్రోగ్రామ్‌లో భాగస్వామ్యం కలిగి ఉన్నాయి.ఈ ఏడాది మరో 30 నుంచి 40 విశ్వవిద్యాలయాలను ఇందులో కలపాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఇందులో భాగంగా వేము టెక్నికల్ యూనివర్సిటీ నూతన భాగస్వామిగా చేరింది. యూనివర్సిటీ ఆఫ్ ఇంజినీరింగ్ ఒ మేనేజ్‌మెంట్ కోల్‌కతా, వోక్సెన్ యూనివర్సిటీలు పెగా విద్యా భాగస్వామ్య విస్తరణకు నిదర్శనంగా నిలిచాయి.విశ్వవిద్యాలయాలతో నేరుగా పని చేసే ఈ విధానం ద్వారా పెగా ఫ్యాకల్టీ సామర్థ్యాలను పెంచడంతో పాటు ఏజెంటిక్ ఏఐ, జెన్ ఏఐ, ఎంటర్‌ప్రైజ్ ఆటోమేషన్‌లో నైపుణ్యం కలిగిన పెగా-సర్టిఫైడ్'విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోంది.భారతదేశ డిజిటల్ ఆశయాలకు,సుదీర్ఘ ఆర్థిక స్థిరత్వానికి నైపుణ్యాల పెంపు ఎంతగానో అవసరమని పెగా గట్టిగా విశ్వసిస్తోంది.పెగా,విశ్వవిద్యాలయాలు చేపట్టే కార్యక్రమాలు ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆధునిక పాఠ్యాంశాలను స్వతంత్రంగా బోధించగలిగేలా ప్రొఫెసర్లకు పెగా టెక్నాలజీపై శిక్షణ ఇచ్చి,సర్టిఫికేషన్ అందిస్తాయి. విద్యార్థుల్లో వృత్తిపరమైన,సలహాదారు నైపుణ్యాలను పెంపొందించడానికి పెగా ఇంప్లిమెంటేషన్ భాగస్వామ్యంతో పని చేస్తాయి.

ప్రతి విశ్వవిద్యాలయ భాగస్వామ్యం ఒక్కో బ్యాచ్‌కి 1.5 సంవత్సరాల కాలపరిమితితో సాగుతుంది. ఒక్కో బ్యాచ్‌లో సగటున 40 నుంచి 50 మంది విద్యార్థులు ఉంటారు. విశ్వవిద్యాలయాలు తమ ఆసక్తికి అనుగుణంగా ప్రతీ ఏటా కొత్త బ్యాచ్‌లను ప్రారంభించే వెసులుబాటు ఉంటుంది. ముఖ్యంగా,పలు విశ్వవిద్యాలయాలు పెగా యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్' తమ క్రెడిట్ కోర్సుగా (పరిశీలించి మార్కులు/క్రెడిట్లు ఇచ్చే కోర్సుగా) ఆమోదించాయి. దీని వల్ల విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే పరిశ్రమ నైపుణ్యాలతో పాటు అధికారిక గుర్తింపును కూడా పొందుతారు.ఈ సందర్భంగా పెగా ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ.. మనం అధ్యాపకులకు శిక్షణ ఇచ్చినప్పుడు అది ఒక్క గ్రాడ్యుయేషన్ బ్యాచ్‌కే కాకుండా,ఆ తర్వాత వచ్చే వేలాది మంది విద్యార్థులు ఏళ్ల తరబడి నేర్చుకునే విధానాన్ని మారుస్తుందన్నారు. యూఈఎం, వోక్సెన్ విశ్వవిద్యాలయాలతో వచ్చిన అసలైన మార్పు ఇదేనన్నారు.ముందుగా ప్రొఫెసర్లకు సర్టిఫికేషన్ ఇస్తామన్నారు.దీని వల్ల పెగా నైపుణ్యాలు ఏదో ఒకసారికే పరిమితం కాకుండా, ఈ విశ్వవిద్యాలయాల బోధనా విధానంలో భాగమవుతాయన్నారు.వేము టెక్నికల్ యూనివర్సిటీ ఈ ఏడాది మాతో కొత్తగా ప్రయాణం



ప్రారంభిస్తుండగా,యూఈఎం 'వోక్సెన్'లలో మేము శిక్షణ ఇచ్చిన ప్రొఫెసర్లు ఇప్పుడు ఆధునీకరించిన యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్ పాఠ్యాంశాలను స్వతంత్రంగా బోధించగల సామర్థ్యాన్ని సాధించారన్నారు. ఈ రకమైన అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధి విధానం ద్వారా మా పరిధిని పెంచుతూ,భవిష్యత్తుకు తగిన యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్ పాఠ్యాంశాలను మరింత ఎక్కువ మంది విద్యార్థులకు చేరువ చేయగలుగుతున్నామని తెలిపారు. భారత్‌లోని నైపుణ్యాలకు,డిగ్రీతో పాటు మార్కెట్ ఇప్పటికే గుర్తించిన సర్టిఫికేషన్‌తో క్యాంపస్ నుంచి బయటకు వచ్చే గ్రాడ్యుయేట్లకు మేము ఇస్తున్న నైపుణ్యానికి ఇవి ఉదాహరణలు అన్నారు. ఈ సందర్భంగా వేము టెక్నికల్ యూనివర్సిటీ డీన్ మాట్లాడుతూ పరిశ్రమ, విద్యా సంస్థల భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే క్రమంలో 'పెగా'తో జతకట్టడం వేము ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి ఎంతో గర్వంగా ఉందన్నారు.విద్యార్థుల భవిష్యత్తుకు తగిన నైపుణ్యాలు,పరిశ్రమ అనుభవం,అర్థవంతమైన కెరీర్ అవకాశాలను అందించడంలో మాకున్న నిబద్ధతకు ఈ భాగస్వామ్యం ప్రతిబింబిస్తుందని తెలిపారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):**ప్రజాసేవే తన ధ్యేయమని,ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రజా సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని,ప్రజా సమస్యల పరిష్కారమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యత ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక కాలనీల ప్రజలతో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పారదర్శకంగా, జవాబు దారీతనంతో,వేగవంతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ స్థానిక కాలనీల ప్రజలతో కలిసి సైబరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పాల్గొన్నారు.



# మాదాయిపల్లిలో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**తల్లిపాలే శిశువుకు సంపూర్ణ పోషకాహారం...**

**అంగన్వాడి వెల్జాల్ సెక్టార్ సూపర్వైజర్ తిరుమల**

**తలకొండపల్లి,ఆగస్టు03 (ప్రజాజ్యోతి)** తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని మొదటి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు తప్పకుండా పట్టించాలని వెల్జాల్ సెక్టార్ అంగన్వాడీ సూపర్వైజర్ తిరుమల అన్నారు.సోమవారం తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయిపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.వెల్జాల్ సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ తిరుమల హాజరై ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల యొక్క ప్రాముఖ్యత వివరించారు.ప్రతి సంవత్సరం ఆగస్టు01 నుండి 07 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ తల్లిపాల వారోత్సవ ముఖ్య ఉద్దేశం తల్లిపాల ప్రాముఖ్యతను,అవగాహన కల్పిస్తామన్నారు.శిశువు పుట్టిన వెంటనే వచ్చే మురుపాలు శిశువుకు తొలి టీకా వంటివని ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాదాయిపల్లి సర్పంచ్ గుల్ల సుధాకర్,ఉపసర్పంచ్ ఆంజనేయులు,పంచాయతీ సెక్రెటరీ వివేక్ వర్ధన్,అంగన్వాడీ టీచర్ పద్మ,.గర్భిణీలు బాలింతలు,పిల్లలు,తల్లులు తదితరు పాల్గొన్నారు.



# ఉద్యోగుల డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి

**పెన్-డౌన్ తో ఉపాధి కూలీలు,రైతులు అవస్థలు**

**సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం**

**తలకొండపల్లి ఏపీవో కృష్ణయ్య.**

**తలకొండపల్లి,ఆగస్టు 03 (ప్రజాజ్యోతి)** ఉద్యోగుల సుదీర్ఘ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా పెన్-డౌన్ కార్యక్రమం కొనసాగుతోంది.నిరసనలో భాగంగా ఉద్యోగులు విధులను పూర్తిగా బహిష్కరించారు.పెండింగ్ బిల్లులు ,ప్రమోషన్లు,సర్వీస్ రూల్స్ అమలు వంటి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తూ సోమవారం తలకొండపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద పెన్ డౌన్ షట్ డౌన్ అంటూ నిరసన వ్యక్తం చేశారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చొరవ చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.ఉద్యోగులు సమ్మెలో ఉండటంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కూలీలకు వేతనాల చెల్లింపులు,రైతులకు సంబంధించిన సబ్సిడీలు,దరఖాస్తుల ప్రక్రియలు పూర్తిగా నిలిచిపోయాయి.దీంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం పెద్ద మనసు చేసుకొని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, ఉద్యమాన్ని విరమింపజేయాలని ఉద్యోగ సంఘ నాయకులు కోరారు.లేకుంటే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో కృష్ణ,ఈసీ




కృష్ణ,టీఏలు లతరాణి,సువర్ణ,తానయ్య,శ్రీనివాస్,కంప్యూటర్ ఆపరేటర్ జయరాం తో పాటు ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బ్యాంక్ కాలనీలో 54 లక్షల రూపాయల వ్యయం తో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనుల పర్యవేక్షణ

**బ్యాంక్ కాలనీలో వర్షపు నీటికి శాశ్వత పరిష్కారం ...**

**రాష్ట్ర నాయకులు బన్నాల**

**ఉప్పల్,ఆగస్టు3,(ప్రజాజ్యోతి):** బీరప్ప గడ్డ డివిజన్లోని బ్యాంక్ కాలనీలో సుమారు 54 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను జిహెచ్ఎంసి అధికారులు కాంట్రాక్టర్ తో కలిసి పర్యవేక్షించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,
అనంతరం ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ పిస్తా హౌస్ బ్యాంక్ కాలనీ మీదుగా వర్షపు నీరు పోవడానికి గతంలో బ్యాంక్ కాలనీ విజ్ఞాన్ స్కూల్ నుండి ఆటో స్టాండ్ వరకు 1000 ఎం ఎం దయ పైప్ లైన్ వేయడం జరిగిందని అదేవిధంగా బ్యాంక్ కాలనీ ఫణి మెడికల్ షాప్ నుండి సాయిరాం నగర్ కాలనీ ట్రాన్స్ఫార్మర్ వరకు బాక్స్ డ్రైన్ పనులు పూర్తయ్యాయని ఇప్పుడు బ్యాంక్ కాలనీ ఆటో స్టాండ్ నుండి ఫణి మెడికల్ షాప్ వరకు నాలుగు ఫీట్ల వెడల్పుతో బాక్స్ డ్రైన్ పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో శంకుస్థాపన చేసుకోవడం జరిగిన విషయాన్ని గుర్తు చేస్తూ సోమవారం ఆ పనులను కాంట్రాక్టర్ ద్వారా మొదలు పెట్టామని అన్నారు. వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలకు సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని , నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని, కాంట్రాక్టర్ తో అన్నారు.





# తారానగర్ తుల్జా భవాని మంగళవారం అమ్మవారికి శాకంబరి అలంకరణ





**శేరిలింగంపల్లి, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):**ఓం శ్రీ తుల్జా భవానీ దేవ్యై నమః ఆషాఢ మాసం తే: 04-08-2026 మంగళవారం శ్రీ తుల్జా భవానీ అమ్మవారికి శాకాంబరీ అలంకరణ నిర్వహించబడుతుందని అని ఆలయ పూజారి ప్రణీత్ శర్మ తెలిపారు. ఈ అలంకరణ దాతలు డా.బి.కె.రాఘవ రెడ్డి పుత్రుడు బి.కె.వెంకట రాజ శేఖర్ రెడ్డి ( ఆలయ చైర్మన్) ధర్మకర్తల మండలి. ఆషాఢ మాసం శాకం అర్పించడం చాలా విశేషం.మన పూర్వీకులు చెప్పిన గాథ ప్రకారంగా అమ్మవారికి శాఖలు (కూరగాయలు) అర్పిస్తే ఊరంతా చల్లగా ఉండి పాడిపంటలు వానలు సకాలంలో మనకి కావాల్సినటువంటి విజయాన్ని ఆరోగ్యాన్ని చేకూరుస్తూ ఉంటుందని ప్రగాఢ నమ్మకం .కావున భక్తులు అధిక సంఖ్యలో ఈ యొక్క మహత్తర కార్యక్రమంలో పాల్గొని శాఖంబరిదేవి స్వరూపంలో శ్రీ తుల్జా భవానీ అమ్మవారిని దర్శించి ఆశీస్సులు పొందగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# మేడ్చల్ జిల్లా అర్బన్ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల వెంకటేశ్వర్లు సన్మానించిన ఎంపీ ఈటల రాజేందర్



**ఉప్పల్,ఆగస్టు 3,(ప్రజాజ్యోతి)** భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా అర్బన్ ఒబిసి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన బిజెపి సీనియర్ నాయకుడు పుప్పాల వెంకటేశ్వర్లు ను మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ అదివారం శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పుప్పాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఎంపి ఈటల రాజేందర్‌తో పాటు బిజెపి జిల్లా ఓబీసీ అధ్యక్షుడు జే.కె. శేఖర్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తూనే ఒబిసి వర్గాల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో సేవలందించాలని పుప్పాల వెంకటేశ్వర్లకు సూచించారు. పార్టీ అప్పగించిన బాధ్యత లను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజల్లో పార్టీకి మరింత ఆదరణ తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పలుగుల యాదగిరి, ఆకుల ఆంజనేయులు, అశోక్ రెడ్డి, నల్లు పురుషోత్తం రెడ్డి, నాగు నరసింహా, పలుగుల వెంకటేష్, బిక్షపతి, శ్రీనివాస్ చారి ఒబిసి కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేవునిపడకల్ గంగపుత్ర సంఘానికి నూతన పాలక వర్గం ఏర్పాటు



**తలకొండపల్లి ఆగస్టు03 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని దేవునిపడకల్ గ్రామ గంగపుత్ర సంఘానికి నూతన పాలక వర్గం ఎన్నికైంది.ఎలక్షన్ అధికారి రోజా ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికలు నిర్వహించారు.నూతన పాలక వర్గం అధ్యక్షుడుగా అంబటి వెంకటేష్,సెక్రటరీగా కాడమోని నర్సింహా,ఉపాధ్యక్షులుగా గుంటి లింగం,కోశాధికారిగా అంబటి బిక్షపతి డైరెక్టర్లుగా అంబటి రమేష్,అంబటి శ్రీను,అంబటి వెంకటేష్,కాడమోని సత్తయ్య, అంబటి పద్మమ్మలు నూతన పాలకవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.నూతనంగా ఎన్నికైన పాలక వర్గానికి గ్రామ పెద్దలు,నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు అయినా పాలక వర్గం నాయకులు మాట్లాడుతూ....అంకితభావంతో సంస్థను మరింత ముందుకు తీసుకెళ్లి విధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం,మాజీ అధ్యక్షులు అంబటి రమేష్,మాజీ ఉపాధ్యక్షులు మరియు సంఘం సభ్యులు తదితరు పాల్గొన్నారు.

# ఎస్ బి పల్లి గ్రామంలో సర్పంచ్ సుమిత్ర మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ పోచమ్మ బోనాల ఉత్సవాలు

పాల్గొన్న రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్





**కొత్తూర్ ఆగస్టు 03 (ప్రజా జ్యోతి )** ?కొత్తూరు మండలం ఎస్ బి పల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ సుమిత్ర మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో గ్రామ మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను తలపై ఎత్తుకుని, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.?ఈ వేడుకల్లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎస్ బి పల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ప్రత్యేకంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, భోగభాగ్యాలతో ఉండాలని, అమ్మవారి కృపాకటాక్షాలు గ్రామంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

# ఘనంగా డాక్టర్ వైభవ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చేవెళ్ల ఆగస్టు 03(ప్రజా జ్యోతి):** బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. మల్గారి వైభవ్ రెడ్డి, మండల నాయకుడు అత్తెల్లి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం చేవెళ్లలో బీజేపీ, బీజేవైఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజాసేవలో అంకితభావంతో పనిచేస్తున్న డా. వైభవ్ రెడ్డి రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువతకు ఆదర్శంగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని కోరారు. అనంతరం డా. మల్గారి వైభవ్ రెడ్డి మాట్లాడుతూ.. తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీస్సులు, పార్టీ నాయకత్వం సహకారంతో ప్రజాసేవలో మరింత నిబద్ధతతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కల నెరవేరుస్తున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



**తలకొండపల్లి,ఆగస్టు 03 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్మిస్తున్న పూర్తి ఇండ్లు,అసంపూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా వెల్జాల్ గ్రామానికి చెందిన మంద శాంతమ్మ ఇంటి స్లాబ్ నిర్మాణానికి కావలిసిన సిమెంట్,ఇనుము (సీకులు)లను రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మ న్ ఉప్పల వెంకటేష్ తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సహాయం పొందిన నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్జాల్ గ్రామ సర్పంచ్ వానరాసి రాములమ్మ తనయుడు వానరాసి వెంకటేష్,ఉప సర్పంచా శివ విజయలక్ష్మివిజయ్ కుమార్,వార్డు సభ్యులు దుల్ల శ్రీశైలం,వట్టేల శేఖర్,దుబ్బ గణేష్,సంపత్ కుమార్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం -- చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, ఆగస్టు 3.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్‌లో 270 ఆలయాలకు ప్రభుత్వ బోనాల పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆలయాలకు మంజూరు చేసిన ఆర్థిక సహాయ చెక్కులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం మారేడ్‌పల్లిలోని మల్టీ పర్పస్ హాల్‌లో ఆలయాల ప్రతినిధులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని సుమారు 270 ఆలయాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తోందని తెలిపారు. బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందని పేర్కొన్నారు.ఇంకా ఆర్థిక సహాయం అందని లేదా ఇప్పటివరకు దరఖాస్తు చేయని ఆలయాల ప్రతినిధులు వెంటనే తనను సంప్రదించాలని ఎమ్మెల్యే కోరారు.సంబంధిత అధికారులతో మాట్లాడి అర్హత ఉన్న ప్రతి ఆలయానికి ప్రభుత్వ ఆర్థిక సహాయ చెక్కులు అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు నవజీవన్ విద్యార్థుల ఎంపిక



**చేవెళ్ల ఆగస్టు 03(ప్రజా జ్యోతి):** గౌతమ్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ తైక్వాండో ఛాంపియన్‌షిప్--2026లో నవజీవన్ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో బర్క వేదశ్రీ (అండర్--26 కేజీలు), పీ. అన్విక (అండర్--18 కేజీలు), భాను (అండర్--20 కేజీలు), పీ. సహస్ర (అండర్--21 కేజీలు) ఉన్నారు. అండర్--26 కేజీల విభాగంలో బర్క వేదశ్రీ జిల్లా స్థాయిలో స్వర్ణ పతకం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ సత్తా చాటి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పోటీలను మాస్టర్ వి. విగ్నేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# ఊరెళ్లలో ఘనంగా బోనాల వేడుకలు

మొక్కులు చెల్లించుకున్న భక్తులు





**చేవెళ్ల ఆగస్టు 03 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ల వార్డులో ఆషాఢ బోనాల వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే అమ్మవారి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో తలపై బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్లు, మేళతాళాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించారు.భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, గ్రామ ప్రజల సుఖశాంతి, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. బోనాల ఉత్సవాలలో ఊరెళ్ళ కౌన్సిలర్లు దూత మల్లేష్, డప్పు సువర్ణ చందు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. అమ్మవారి కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాల్లో మాజీ సర్పంచ్ నర్సింలు, వార్డు ప్రజలు, రాంప్రసాద్, చంద్రశేఖర్, ప్రవీణ్, ఆసిఫ్, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో టీచర్ల పాత్ర కీలకం

జిల్లా వేదాస్ అధ్యక్షుడు పోలోజు కృష్ణమాచారి

అజ్ఞాన అంధకారాన్ని తొలగించేవాడు గురువు

విశ్వకర్మ టీచర్లకు ప్రొ. జయశంకర్ అవార్డుల ప్రధానం




**యాచారం, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):** ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతిని పురస్కరించుకుని విశ్వకర్మ ఎంప్లాయిస్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో విశ్వకర్మ వర్గానికి చెందిన ఉపాధ్యాయులకు సాయి గాయత్రి జూనియర్ కళాశాల హస్తినాపురంలో జయశంకర్ స్మారక అవార్డులను ఘనంగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వేదాస్ అధ్యక్షుడు పోలోజు కృష్ణమాచారి మాట్లాడుతూ.. మాతృదేవోభవ, పితృదేవోభవ, గురుదేవోభవ ఈ ముగ్గురిని దైవంతో సమానంగా భావిస్తారని చెప్పారు. అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించేవాడు గురువు అని మంచి చెడుల ప్రాధాన్యాన్ని నేర్పి సన్మార్గం చూసేవారు గురువులని అన్నారు. నేటి విద్యార్థులను రేపటి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని కొనియాడారు. కార్యక్రమంలో అవార్డు గ్రహీతలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బోనాల పండుగకు ఆలయాల వద్ద మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయండి



**శేరిలింగంపల్లి,ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):** ప్రజావాణిలో వచ్చే ఆదివారం బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వము నుంచి చేయవలసిన పనులను త్వరగా చేయాలని ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ ని కోరిన మిద్దెల మల్లారెడ్డి వచ్చే ఆదివారం బోనాల పండుగ సందర్భంగా ప్రతి గుడి వద్ద లైటింగ్ ఏర్పాటు చేయడం అవసరమైన చోట మొరం పోయడం డస్ట్ వేయడం కంకర వేయడం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని పండగ కన్నా రెండు మూడు రోజులు ముందే చేయగలరని కోరుతున్న మిద్దెల ఎందుకంటే గతంలో కూడా ఇలాగే పండగ రోజే పనులు చేపట్టినారు అప్పుడు భక్తులకు చాలా ఇబ్బంది ప్రజలకు ఇబ్బంది కాబట్టి త్వరగా పనులను ముగించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మిద్దెల మల్లారెడ్డి కోరడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మిద్దెల మల్లారెడ్డి తో పాటు గంగారం సంగారెడ్డి పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న మాజీ ఎంపీటీసీకి ఎమ్మెల్యే పరామర్శ



**తలకొండపల్లి,ఆగస్టు03 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య గత పది రోజుల నుండి తీవ్ర జ్వరంతో బాధపడుతూ స్థానిక వైద్యుల సూచన మేరకు గత నాలుగు రోజుల క్రితం తుక్కుగూడలోని కొండేటి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.వైద్యుల సూచన మేరకు లివర్ కొంచెం డ్యామేజ్ ఉందని శస్త్ర చికిత్స చేశార.గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం తుక్కుగూడలోని కొండేటి ఆసుపత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం వైద్య బృందంతో మాట్లాడి యాదయ్యకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు.ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని అధైర్య పడోద్దని యాదయ్యకు ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు.పరామర్శించిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,చుక్కాపూర్ మాజీ ఉప సర్పంచ్ జక్కు శ్రీనివాస్ రెడ్డి,తుక్కుగూడ రాందాస్,జర్నలిస్ట్ చంద్రకుమార్,నర్సింలు,శ్రీను తదితరులున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com


# రాత్రి అయిందంటే చాలు చలరేగిపోతున్న ఇసుక మాఫియా

**చీపునుంతలలో అక్రమ ఇసుక రవాణా కలకలం**

**రాత్రి వేళల్లో యథేచ్ఛగా ట్రాక్టర్లు, లారీల రాకపోకలు**

**తలకొండపల్లి పోలీసులకు తహసీల్దార్ లేఖ**

**తలకొండపల్లి,ఆగస్టు 03 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని చీపునుంతల గ్రామ పరిధిలో అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తవ్వి,రాత్రి సమయంలో తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో రెవెన్యూ అధికారులు సోమవారం పోలీసు శాఖకు ఫిర్యాదు చేశారు.తలకొండపల్లి తహసీల్దార్ కె.రమేష్ కుమార్ తలకొండపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ కు ఫిర్యాదు లేఖ అందజేశారు.కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నుండి అందిన సమాచారంతో తలకొండపల్లి సహాయ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చేసిన క్షేత్రస్థాయి తనిఖీ ఆధారంగా ఈ ఫిర్యాదు చేసినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు.ప్రతినిత్యం తలకొండపల్లి మండలం చౌరస్తా నుండి కడ్తాల్ వెళ్లే రహదారి మీదుగా రాత్రి 9:30 గంటల తర్వాత ట్రాక్టర్లు,లారీల ద్వారా ఇసుకను యథేచ్ఛగా తరలిస్తున్నారని సమాచారం అందినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు.ఈ ఇసుకను బడంగ్ పేట్,నాదర్‌గుల్,బాలాపూర్,అంబర్‌పేట్ తదితర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం అందినట్లు తెలిపా.గ్రామాల్లో రాత్రి వేళల్లో జరుగుతున్న ఈ అక్రమ రవాణాతో రహదారులు దెబ్బతింటున్నాయని,ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.అక్రమ ఇసుక తవ్వకాల వల్ల ప్రభుత్వానికి ఆదాయం నష్టం వాటిల్లడంతో పాటు పర్యావరణానికి కూడా హాని కలుగుతోందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో పోలీస్ సిబ్బంది అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మాఫియాపై నిఘా ఉంచాలని,అక్రమ ఇసుక తవ్వకాలు మరియు రవాణాలో నిత్యం పాల్గొంటున్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ ను కోరారు.ఇలాంటి నేరాలు పునరావృతం కాకుండా నివారణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఫిర్యాదు కాపీలను జిల్లా కలెక్టర్,కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారిలకు సమాచారం కోసం,చీపునూతల గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులో ప్రజల అవగాహన కోసం


GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

From
Sri.K.Ramesh Kumar
Talakondapally Mandal,
Ranga Reddy District.

To
The Station House Officer,
Talakondapally Mandal,
Ranga Reddy District.

Lr.No.B/908/2026, Dated:29.07.2026.

Sir,

Sub:- Ranga Reddy District – Kandukur Division – Talakondapally Mandal – Cheepununthala Village – Illegal excavation of Sand without permission – Request to keep strict vigilance – Reg.

Ref:- 1.Information received in the WhatsApp from RDO, Kandukur, dt.28.07.2026.
2.Field inspection by ARI, Talakondapally.
& & &

I inform that, vide reference cited, (copy enclosed) it is informed that sand is being transported to Badangpet, Nadergul, Balapur, Amberpet through route between Talakondapally Mandal chourastha & Kadthal Route in the night from 9:30PM onwards.

Therefore, in this regard, I request you to please instruct the patrolling parties to keep strict vigilance and further I request to Bind over the habitual persons involved in illegal mining /sand transportation etc., to curb repetition of the offences.

Encl: (As above)

Yours faithfully,
Tahsildar,
Talakondapally Mandal.

Copy submitted to the District Collector, Ranga Reddy District for favour of kind information.
Copy submitted to the Revenue Divisional Officer, Kandukur Division Ranga Reddy District for favour of kind information.
Copy to Cheepununthala Grama Panchyath Notice board.

పంపినట్లు తెలిపారు.ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ అధికారులు పోలీసులను కోరారు..

# నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాలు విక్రస్తున్న వ్యాపారులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలి

**వ్యాపారులకు వంద పాడుతున్న వ్యవసాయ అధికారులను డిస్మిస్ చేయాలి**

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్**


**కొడంగల్ ఆగస్టు 03 ప్రజా జ్యోతి న్యూస్** :నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాలు విక్రస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. అన్నం పెట్టే రైతన్నను మోసం చేసి నకిలీ ఎరువులు, విత్తనాలు విక్రస్తున్న వ్యాపారులపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల యాలాల మండలం హాజీపూర్ గ్రామంలో పరిగి నియోజకవర్గ కేంద్రంలో నకిలీ ఎరువులు అమ్ముతూ పట్టుబడిన విషయం తెలిసిందే. ఇలాంటి సంఘటనలు మునుముందు జరగకుండా అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్ జిల్లాతో పాటు పరిగి తాండూర్ కోడంగల్ నియోజకవర్గాలలో ముఖ్యంగా తాండూరు , కోడంగల్ నియోజకవర్గాలు కర్ణాటక బార్డర్లో ఉన్న ప్రాంతంలో విత్తనాలలు , ఎరువుల దుకాణాలు వాడవాడలో వెలిశాయన్నారు. అన్నం పెట్టే రైతన్నకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తే పంట సాగు దిగుబడులు అధికంగా వచ్చి రైతులు లాభ పడతారని కుటుంబాలు బాగుపడతాయని అదే నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులతో పంటలు పండక దిగుబడులు రాక రైతులు అల్లాడిపోతారని, రైతుల కుటుంబాలు చిద్రమవుతాయని రైతులను మోసం చేస్తే దేవుడిని మోసం చేసినట్లు అని నకిలీ విత్తనాలను ఎరువులను అమ్మే వ్యాపారులపై పిడి యాక్ట్ నమోదు చేసి కఠిన శిక్షలు పడే విధంగా చూడాలని ముఖ్యంగా ముఖ్యంగా తమ స్వలాభం కోసం నకిలీ విత్తనాలు నకిలీ ఎరువులు విక్రయిస్తున్న వ్యాపారులకు వంత పాడుతున్న వ్యవసాయ శాఖ అధికారులను విధులనుండి డిస్మిస్ చేయాలని . జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ



పూర్తి స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులతో పాటు నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మే వ్యాపారులపై ఎప్పటికప్పుడు నిగా ఉంచాలని కోరారు.

# దొంగతనానికి వచ్చి ఇంట్లోనే నిద్రపోయిన దొంగ..!

**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 03(ప్రజా జ్యోతి):** దొంగతనం చేయడానికి వచ్చిన వ్యక్తి ఇంట్లోనే నిద్రపోయిన వింత ఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. ఇంటి యజమాని నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ పట్టణంలోని గాంధీ కాలనీలో నివసిస్తున్న వారు కుటుంబంతో కలిసి శనివారం తమ స్వగ్రామమైన నవాబుపేట మండలం చించల్‌పేటకు వెళ్లారు. సోమవారం ఉదయం తిరిగి ఇంటికి రాగానే తలుపు తాళం పగలగొట్టబడినట్టు గమనించారు. ఇంట్లోని కబోర్డులో ఉంచిన రూ.20 వేల నగదు, సుమారు 2 తులాల 8 మాసాల బంగారు నల్లపూసల గొలుసు కనిపించకపోవడంతో అనుమానం కలిగింది. అనంతరం బెడ్‌రూమ్‌లోకి వెళ్లి చూడగా, ఒక వ్యక్తి బట్టలు లేకుండా మంచంపై నిద్రపోతూ కనిపించాడు. దీనితో వెంటనే అప్రమత్తమైన యజమాని డయల్ 100కి సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారణ జరిపారు. అతడిని గాంధీ కాలనీకి చెందిన సెంట్రల్ మెథడిస్ట్ చర్చి యూత్ ప్రెసిడెంట్ ఎస్. వరుణ్‌గా గుర్తించారు. తన ఇంట్లో దొంగతనం చేసిన వరుణ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని నవీన్ కుమార్ వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఎస్ఐ స్పందిస్తూ, దొంగతనం కేసు నమోదు చేసి సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.



# విద్యా వ్యవస్థ అంత దారుణమా

**హైదరాబాద్ :** మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సుమారు లక్షా పదివేల మంది విద్యార్థులు వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుంచి పట్టాలు పొందుతున్నారు. కానీ ఈ పట్టాలు చేతపట్టుకుని బయటకు వస్తున్న యువతలో కేవలం పదిహేను శాతం మంది మాత్రమే పరిశ్రమల ప్రమాణాలకు సరిపోతున్నారు. మిగిలిన మెజారిటీ విద్యార్థులు కనీసం ప్రాథమిక కోడింగ్ లేదా కమ్యూనికేషన్ నైపుణ్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల పరిస్థితిని ప్రస్తావిస్తూ కఠినమైన పదాలు వాడారు. గమనించాల్సిన విషయం ఏమిటంటే గతంలో కేసీఆర్ కూడా అసెంబ్లీలో ఇదే ఆందోళన వ్యక్తం చేశారు. ఇద్దరు నేతల మాటల శైలి వేరుగా ఉన్నప్పటికీ వారిద్దరి ఆవేదన వెనుక ఉన్న ప్రధాన కారణం మన విద్యావ్యవస్థలో నెలకొన్న తీవ్రమైన లోపమే.సాంకేతిక విద్య ఈ స్థాయికి దిగజారడానికి ప్రధాన కారణం విద్యావ్యవస్థ పూర్తిగా వ్యాపారమయం కావడమే. గత కొన్ని సంవత్సరాలుగా పుట్టగొడుగుల్లా వెలిసిన ప్రైవేట్ కళాశాలల్లో తగినంత మౌలిక వసతులు అసలే లేవు. ఆధునిక ప్రయోగశాలలు లేకపోవడం అలాగే అనుభవం ఉన్న నాణ్యమైన అధ్యాపకుల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వైపు వేగంగా దూసుకుపోతుంటే చాలా కాలేజీలు ఇంకా కాలం చెల్లిన సిలబస్‌నే బోధిస్తున్నాయి. ప్రశ్నాపత్రాలు కేవలం పుస్తకాల్లోని విషయాలను గుడ్డిగా గుర్తుపెట్టుకుని రాసే రీతిలోనే ఉంటున్నాయి. దీనివల్ల విద్యార్థుల్లో సమస్యలను స్వయంగా పరిష్కరించే ధోరణి పూర్తిగా కరువవుతోంది.తల్లిదండ్రులు తమ కష్టపడిన సంపాదనతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే ఫీజు సాయాన్ని కలిపి లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు. పిల్లలను ఎంతో ప్రయాసపడి ఇంజినీరింగ్ చదివిస్తే డిగ్రీ పూర్తయ్యాక ప్రైవేట్ రంగానికి అవసరమైన నైపుణ్యాలు రావడం లేదు. దీనితో నిరుద్యోగ యువత తీవ్ర నైరాశ్యంలోకి వెళ్లిపోతూ చివరకు ప్రభుత్వ ఉద్యోగాల కోసం తీవ్రంగా ఒత్తిడి తెస్తున్నారు. ఇంజినీరింగ్ పాసైన కుర్రాడు కనీసం చిన్న ఉద్యోగానికైనా సరిగ్గా వెళ్లలేకపోతున్నాడనే ఆవేదన



పాలకులలో స్పష్టంగా కనిపిస్తోంది. నాయకులు చేసిన తీవ్రమైన వ్యాఖ్యలలో ఎవరి మనోభావాలను కించపరచాలనే ఉద్దేశం లేదు. అక్కడ కనిపిస్తున్నది సమాజం ముందున్న ఒక స్పష్టమైన వాస్తవం.పరిశ్రమల అవసరాలకు తగ్గ ప్రాక్టికల్ నైపుణ్యాలు లేకపోవడం వల్ల యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన శిక్షణ లేని కారణంగా కనీసం ఒక చిన్న దరఖాస్తును కూడా సరిగ్గా రాయలేని స్థితిలో విద్యార్థులు బయటకు వస్తున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి కేవలం విమర్శలు సరిపోవు కానీ సరైన ప్రణాళికలు అవసరం. కాలేజీలు కేవలం మార్కులు అలాగే సర్టిఫికెట్లు ఇచ్చే యంత్రాలుగా మారడం వల్ల సమాజానికి ఒరిగేది ఏమీ లేదు. సాంకేతిక రంగంలో ప్రపంచంతో పోటీపడే అర్హతలను అందించేలా విద్యాప్రమాణాలు పూర్తిగా మారాలి. అప్పుడే యువతకు బంగారు భవిష్యత్తు లభిస్తుంది.ప్రస్తుత తరానికి అర్థమయ్యేలా సులభమైన మంచి తెలుగులో మన విద్యావ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసుకోవాలి. యువత కేవలం డిగ్రీ పత్రాల కోసం కాకుండా నిజమైన నైపుణ్యాలు సంపాదించే దిశగా అడుగులు వేయాలి. ప్రభుత్వం కూడా కాలం చెల్లిన సిలబస్‌ను మార్చి పరిశ్రమలకు కావాల్సిన కోర్సులను కాలేజీల్లో ప్రవేశపెట్టాలి. అప్పుడే ఈ రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి ప్రపంచ వేదికపై గర్వంగా నిలబడగలుగుతాడు. నేటితరం యువతకు కావాల్సింది కేవలం డిగ్రీ కాదు కానీ అద్భుతమైన సృజనాత్మకత. ఈ దిశగా అందరూ కలిసికట్టుగా ఆలోచించి తగిన చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

# మృతురాలి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల ఆర్థికసాయం అందజేత

**తలకొండపల్లి,ఆగస్టు03 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో అయిల్ పెంటమ్మ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మరణించడం జరిగింది.ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ బూజురి పుష్పమ్మ అంజన్ రెడ్డి ద్వారా తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ స్థానిక నాయకుల ద్వారా దహన సంస్కారాల నిమిత్త రూ.3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుష్పమ్మ అంజన్ రెడ్డి,ఉప సర్పంచ్ సొప్పరి చంద్రశేఖర్,వార్డు సభ్యులు ఆయిల్ శివకుమార్ గౌడ్,మొగిలి శెట్టి మహేష్,భైరపాక ఇందిరమ్మ,పెద్దలు రఘుమరెడ్డి,భాషమోని మల్లేష్,ఆయిల్ శంకరయ్య గౌడ్,చంద్రయ్య గౌడ్ ,వెంకట్రాములు గౌడ్,మల్లేష్ సొప్పరి,తిరుమని ఆంజనేయులు, అజయ్, హరీష్ ,అంజి,తెలగమల్ల రమేష్ గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జన్మదిన వేడుకకు హాజరైన పరమేశ్వర్ రెడ్డి,కంది శ్రవణ్ రెడ్డి,

**ఉప్పల్,ఆగస్టు3,(ప్రజాజ్యోతి):** సీనియర్ కాంగ్రెస్ నేత, ఉప్పల్ 'ఏ ' బ్లాక్ సెక్రటరీ ప్యాట మురళీ కృష్ణ ముదిరాజ్ మనువడు చిన్నారి రుద్రాంశు 1వ పుట్టిన రోజు సందర్భంగా హబ్సీగూడ పసంద్ బ్యాంక్విట్ హాల్ లో నిన్న సాయంత్రం జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి హాజరై చిన్నారి రుద్రాంశు ను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకల్లో సీనియర్ నాయకులు, మాజీ ఫ్లోర్ లీడర్ కంది ఆగి రెడ్డి , డీసీసీ ఉపాధ్యక్షులు బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి , ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, గుండు రాజన్న, మాలు నాయక్, రాజు నాయక్ రాము, వినోద్, బీకూ నాయక్, హబ్సీగూడతో పాటు వివిధ డివిజన్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# బాబా నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా

**ఉప్పల్,ఆగస్టు3,(ప్రజాజ్యోతి):** నాచారం డివిజన్ పరిధిలోని బాబా నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు శంకుస్థాపన ఉప్పల్ శాసనసభ్యులు శ్రీ బండార్ లక్ష్మిరెడ్డి ప్రారంభించడం జరిగింది,ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులుసాయి జెన్ శేఖర్ మెడల మల్లికార్జున గౌడ్ పోగుల వెంకటరమణారెడ్డి నమిలికొండ భూపాల్ రెడ్డి టేకులపల్లి రామచందర్ జర్రిపోతుల భాస్కర్ మంగోలి శివ హరిప్రసాద్ ఉబేద్ ఉప్పల సంతోష్ గౌడ్ మధుసూదన్ రెడ్డి ఊట్కూరు రాజేష్ గౌడ్ కొత్త విజయచందర్ సుగుణాకర్ రోహిత్ పొన్నాల మహేందర్ పొన్నాల మూర్తి పొన్నాల రాజు హాజీ బాబా జబ్బర్ కందుల రాజు సదినేని సాయి భూపతి అశోక్ మేడల ప్రేమ్ కుమార్ గౌడ్ సాయిబాబా చారి ఎల్లేష్ గజ్వేల్ శ్రీనివాస్ మల్లికార్జున్ గౌడ్ కే రామకృష్ణారెడ్డి లడ్డు శివ ఇరకల రాజు ఈశ్వర్ గౌడ్ యూసుఫ్ ఐలయ్య యాదవ్ పీరు నాయక్ సి వెంకటేష్ గౌడ్



# శ్రీ నల్ల పోచమ్మ ఆలయ కమాన్ ప్రారంభం

ముఖ్య అతిథి మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,ఆగస్టు3,(ప్రజాజ్యోతి)** ఉప్పల్ వెంకటేశ్వర కాలనీ లోని నల్ల పోచమ్మ ఆలయ కమాన్ ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా జరిగింది, ఆలయ కమాన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు,ఆలయ కమిటీ, కాలనీవాసులతో కలిసి ఆలయ కమాన్ ను రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమాన్ దాత అన్నపురెడ్డి ఈశ్వర్ రెడ్డి ,అన్నపురెడ్డి అన్నపూర్ణ రెడ్డి,విజయ్ కార్తీక్ రెడ్డి,ఈశా రెడ్డి,కాలనీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్. నరసింహచారి సల్ల ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, భాస్కర్ రెడ్డి,వీరయ్య రవీందర్, వెంకటాచారి, నవీన్ రెడ్డి, సోమయ్య, వెంకటేష్ యాదవ్ ముకుందం, మధుసూదన్ రెడ్డి నగేష్ యాదవ్,తుమ్మల దేవేందర్ రెడ్డి,కుమ్మరి సత్తయ్య కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు,

## అందుబాటులోకి తొలి ప్రైవేట్ ఆయిల్ పామ్



**ఖమ్మం :** తెలంగాణలో తొలి ప్రైవేటు సమీకృత ఆయిల్‌పామ్ పరిశ్రమ ఖమ్మం జిల్లా అంజనాపురంలో ఈ నెల 20న ప్రారంభం కానుంది. గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ రూ.300 కోట్ల పెట్టుబడితో 113.5 ఎకరాల్లో నిర్మించిన ఈ ప్రాజెక్టు ద్వారా 700 మందికి ఉపాధి లభించనుంది. మలేసియా భాగస్వామ్యంతో దేశంలోనే తలమానికంగా నిలిచే సీడ్ గార్డెన్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పాటు రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న మరో ఆరు ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీలను ఈ ఏడాది చివరికల్లా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.తెలంగాణ వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటి ప్రైవేటు సమీకృత ఆయిల్‌పామ్ పరిశ్రమ ప్రారంభానికి సర్వం సిద్ధమైంది. ప్రముఖ గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ సంస్థ ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి రెవెన్యూ పరిధిలోని అంజనాపురం గ్రామపంచాయతీలో ఈ మెగా ప్రాజెక్టును నిర్మించింది. దాదాపు రూ.300 కోట్ల భారీ పెట్టుబడితో 113.5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ సమీకృత పరిశ్రమను ఈ నెల 20న ప్రారంభించేందుకు సంస్థ సర్వ సిద్ధం చేసింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సంస్థ ప్రతినిధులు ఇప్పటికే ఆహ్వానించారు. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 700 మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.ఈ పరిశ్రమలో ఇప్పటికే నర్సరీ కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతుండగా.. దాదాపు మూడు లక్షల మొక్కలను పెంచుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే 1.40 లక్షల మేలైన మొక్కలను రైతులకు సరఫరా చేశారు. ఈ పరిశ్రమ పరిధి కిందికి సంగారెడ్డి జిల్లాతో పాటు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని 12 మండలాలను ప్రభుత్వం కేటాయించింది. ఈ సరికొత్త ఫ్యాక్టరీతో తెలంగాణలో ఆయిల్‌పామ్ పరిశ్రమల సంఖ్య నాలుగుకు చేరుకోనుంది. ప్రస్తుతం భద్రాద్రి జిల్లాలోని అప్పారావుపేటలో గంటకు 90 టన్నులు, అశ్వారావుపేటలో గంటకు 30 టన్నులు, సిద్దిపేట జిల్లా నర్మెటలో గంటకు 30 టన్నులతో కర్మాగారాలు నడుస్తుండగా.. అంజనాపురం కర్మాగారం గంటకు 15 టన్నుల సామర్థ్యంతో అందుబాటులోకి వస్తోంది. ఇదే కాకుండా కల్లూరుగూడెం, బీచ్‌పల్లి, ఇంచర్ల, పెద్దరాత్‌పల్లి, సంకిరెడ్డిపల్లి, యాచారంలలో నిర్మాణ దశలో ఉన్న మరో ఆరు కర్మాగారాలను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ప్రాజెక్టులో ఏర్పాటు కానున్న సీడ్ గార్డెన్ దేశానికే తలమానికంగా నిలవనుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా మలేసియా కంపెనీ భాగస్వామ్యంతో గోద్రెజ్ సంస్థ ఈ విత్తన తోటను అభివృద్ధి చేస్తోందని ఆయన తెలిపారు. దీని ద్వారా రైతులకు తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడినిచ్చే హైబ్రిడ్ రకాల విత్తనాలు లభిస్తాయని ఇవి అంతర్గత పంటల సాగుకు ఎంతో అనుకూలంగా ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రైవేటు సమీకృత పరిశ్రమ రాకతో తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం మరింత వేగంగా పెరగనుందని ఆయన వెల్లడించారు. సాంప్రదాయ పంటలకు భిన్నంగా అధిక లాభాలను ఇచ్చే వాణిజ్య పంటలను తమ ప్రభుత్వం ప్రొత్సహిస్తుందని చెప్పారు.

## భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంలో అసలైన పాత్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదే

**విశాఖపట్నం :** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణంలో అసలైన పాత్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదేననే విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని వైఎస్సార్సీపీ నాయకుడు గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. భూసేకరణ పూర్తి చేయడం, కోర్టు చిక్కులను తొలగించడం, నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం వంటి కీలక నిర్ణయాలు జగన్ హయాంలోనే జరిగాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు, చంద్రబాబు 'కొబ్బరికాయ కొట్టింది నేనే, గుమ్మడికాయ కట్టింది నేనే' అని ప్రగల్భాలు పలుకుతున్నారని, ఎవరైనా కొబ్బరికాయ కొట్టగలరని ఎద్దేవా చేశారు. అసలైన ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులను 81% జగన్ ప్రభుత్వం మాత్రమే పూర్తి చేసిందని తెలిపారు.

## రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో ప్రభుత్వం ఆర్భాటం చేస్తోంది

**పరిశ్రమలకు సరైన వాతావరణం కల్పించడంలో పూర్తిగా విఫలమైంది.**

**ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్**

రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో ప్రభుత్వం ఆర్భాటం చేస్తోందే తప్ప, పరిశ్రమలకు సరైన వాతావరణం కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ విమర్శించారు.ఆంధ్రప్రదేశ్‌లో రూ. 6,700 కోట్ల పెట్టుబడితో టాటా పవర్ కంపెనీ ఏర్పాటు కావాల్సి ఉండేదని, కానీ ఇక్కడి పరిస్థితులు నచ్చక తమ ప్రాజెక్టును వారు ఏపీ నుంచి ఒడిశాకు తరలిపోయారని తెలిపారు. ప్రభుత్వం చెబుతున్నట్లు ఇక్కడ 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' లేదని, అంతా 'క్యాష్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నడుస్తోందని విమర్శించారు. టాటా వంటి నీతి, నియమాలు పాటించే సంస్థలు లంచాలు ఇవ్వలేక రాష్ట్రం వీడి వెళ్తున్నాయని ఆరోపించారు.

## ప్రజలను తప్పు త్రోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**రామడుగు:** బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు తో సంబంధం లేకుండా కాంగ్రెస్ పార్టీ హయాంలో కట్టిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి విడుదల చేసిన నీళ్లను కాళేశ్వరం నీళ్లు అని తెలంగాణ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుల వైఖరిని ఖండిస్తూ రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు జవ్వాజి హరీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయం లో గోదావరి నది మీద శ్రీరాం సాగర్ శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు లను నిర్మించి తెలంగాణ ను సస్యశామలం చేయడం జరిగిందన్నారు.ఈ బిఆర్ఎస్ అధికారం లో వున్నప్పుడు లక్ష కోట్ల ప్రజా ధనాన్ని వృధా చేసి కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు అది కుంగి పోయిందని నీటిని ఎత్తితే ప్రాజెక్టు భారీ ప్రమాదానికి గురి అవుతుందని జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డిఎస్ఏ) స్వయంగా నివేదిక పంపించడం జరిగిందన్నారు. కానీ ఈ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన రాష్ట్ర ప్రజలు మీ నాయకుడిని మీ పార్టీని రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరని ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ నువ్వు ఎన్ని విష ప్రచారాలు చేసిన ఈ సారి నియోజక వర్గం లో నీకు డిపాజిట్ కూడా రాదని అసలు నీకు ఫస్ట్ మీ పార్టీ లో టికెట్ ఇస్తారో లేదో అనే అనుమానం మీదనే వుందట మీ అధిష్ఠానం నువ్వు కూడా నీతులు చెప్తే ఎలా అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు జవ్వాజి హరీష్ ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోల రమేష్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఆరు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్ప శ్రీనివాస్ రెడ్డి మంత్రి మహేందర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ నాగభూషణ్ రెడ్డి సువిన్ యాదవ్ ఉప్పని అంజని ప్రసాద్ ఆరు మండలాల మార్కెట్ కమిటీ పాలకవర్గం సింగిల్ విండో పాలకవర్గం రైతులు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

**పట్టించుకొని విద్యుత్ అధికారులు**



**ధారూర్, ఆగస్టు 03( ప్రజా జ్యోతి):** మండలం పరిధిలోని రుద్రారం గ్రామంలో ఎస్సీ కాలనీలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే మార్చాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పలుమార్లు ఏఈ వేణుగోపాల్ రెడ్డికి వినతి చేసినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో కొన్ని యేళ్ళ క్రితం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను అధికారులు ఏర్పాటు చేశారు. అది శిధిలావస్థకు చేరి స్తంభాలకు కరెంట్ సరఫరా అవుతుంది. ప్రమాదం జరిగే అవకాశం ఉందని పలు మార్లు అధికారులకు కాలని వసూలు వేడుక పట్టించుకోవడం లేదని అవేధ వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకుని ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షిత ప్రాంతానికి మార్చాలని గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు

## వికారాబాద్‌లో చెస్ సందడి - విద్యార్థుల ప్రతిభకు వేదిక






**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 3( ప్రజా జ్యోతి):** వికారాబాద్‌లో చెస్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించబడింది. బర్న్ టు సర్వ్ గ్రూప్ వ్యవస్థాపకుడు విజయేందర్ కుమార్ ఆధ్వర్యంలో వి డి సి ఏ నిర్వహించిన ఈ పోటీలలో జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు న్యాయవాది రవి, డాక్టర్ మురళి, చెస్ కోచ్ పి. అనిల్ కుమార్ హాజరై విద్యార్థులను అభినందించారు. చెస్ ఆట ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆలోచనా శక్తి, ఓర్పు, నిర్ణయ సామర్థ్యం పెంపొందుతాయని వారు పేర్కొన్నారు. టోర్నమెంట్‌ను మూడు విభాగాల్లో నిర్వహించి విజేతలను ఎంపిక చేసి సత్కరించారు. విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, ప్రశంసాపత్రాలను ముఖ్య అతిథులు అందజేశారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సాల్మన్ రాజ్, అనిల్ (క్రికెట్ కోచ్), మౌనిక తదితర నిర్వాహకులు విశేష కృషి చేశారు. వారి సమన్వయంతో కార్యక్రమం సజావుగా కొనసాగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ ఇలాంటి పోటీలు తరచుగా నిర్వహించాలని కోరారు. విద్యార్థుల్లో చెస్‌పై ఆసక్తి పెంపొందించడం, మేధో వికాసాన్ని ప్రోత్సహించడం ఈ టోర్నమెంట్ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

## ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**ధారూర్, ఆగస్టు 03( ప్రజా జ్యోతి):** ప్రజలకు అధికారుకు బాధ్యతగా వ్యవహరిస్తూ అందుబాటులో ఉండాలని, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం మండలం కేంద్రంలోని రైతు వేదికలో ఎంపిడిఓ నర్సింలు అధ్యక్షతన మేరకు ఏర్పాటు చేసిన మండల స్థాయి సమీక్ష సమావేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శాసన సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. మండల స్థాయి అధికారులు వారి శాఖల పరమైన ప్రస్తావన గురించి వివరించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చే విధానం పనిచేస్తున్నారని, ప్రతి నియోజకవర్గంలో రెండు వందల కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నారని, ప్రతి మండలంలో ఒక పబ్లిక్ స్కూల్ ను నెలకొల్పి విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, లంచ్ ఏర్పాటుతో పాటుగా గ్రామాల నుండి బస్సుల ద్వారా రవాణా సౌకర్యం కల్పిచాలని తద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పోరేట్ విద్యను అందించాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి:

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి.**

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారముల డిజిటలైజేషన్ ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాదు నుంచి సోమవారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియ మొత్తాన్ని పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. ఎటువంటి తప్పులు దొర్లకుండా డిజిటలైజేషన్ చేపట్టాలన్నారు. ఎస్ఐఆర్ డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ( హేతుబద్ధీకరణ) ప్రక్రియలపై జిల్లాల వారిగా సమీక్షించారు. ఒకే కుటుంబానికి చెందిన కుటుంబ సభ్యులు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో ఓటు ఉంటే, వారిని ఒకే పోలింగ్ కేంద్రం కిందకు వచ్చేలా రేషనలైజేషన్ (హేతుబద్ధీకరణ) ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. ఒక కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

**జయశంకర్ భూపాలపల్లి.** ప్రజావాణి వినతుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ దరఖాస్తులను వచ్చే వారంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ?కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో మొత్తం 81 దరఖాస్తులు రాగా, వాటిని తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులకు

## జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా నవల్గా నర్సింలు గౌడ్ నియామకం



**బషీరాబాద్, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో బషీరాబాద్ మండలం నవల్గా గ్రామానికి చెందిన నర్సింలు గౌడ్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా నియమిస్తూ జిల్లా డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నర్సింలు గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా సెక్రటరీగా అవకాశం కల్పించిన పార్టీ అధిష్ఠానానికి, జిల్లా డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్‌కు, ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. జిల్లా సెక్రెటరీగా నియమిస్తూ, దుద్యాల మండలానికి ఇన్చార్జిగా బాధ్యతలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.నర్సింలు గౌడ్ నియామకంపై మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో ఆట

**ప్రభుత్వ వైఫల్యం బహిర్గతం**

**మెతుకు ఆనంద్ తీవ్ర విమర్శలు**





**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 03(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న దారుణ పరిస్థితులను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తీవ్రంగా ఖండించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడిన ఆయన, కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. కళాశాలలో మరుగుదొడ్లు, తరగతి గదుల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, ఒకే గదిలో రెండు తరగతులు నిర్వహించడం, మెట్లపై కూర్చొని పాఠాలు వినాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. గతంలో రూ.1 కోటి నిధులతో మంజూరైన 10 అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని నిలిపివేయడం వెనుక కారణాలు ఏమిటో వెల్లడించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ వెంటనే కళాశాలను సందర్శించి సమస్యలను పరిష్కరించకపోతే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని విద్యార్థుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత కాగా, ఆ బాధ్యతను విస్మరించడం పాలకుల వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తోందని మెతుకు ఆనంద్ విమర్శించారు.

## ప్రొహిబిటెడ్ ల్యాండ్స్‌పై ప్రభుత్వ వైఫల్యం బహిర్గతం

**బాధితుల పోరాటానికి మెతుకు ఆనంద్ అండ**





**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 03(ప్రజా జ్యోతి):** ప్రొహిబిటెడ్ ల్యాండ్స్ సమస్యలో ప్రభుత్వ నిర్లక్ష్యం, నిర్వాకం మరోసారి బహిర్గతమైంది. తమ హక్కుల కోసం కలెక్టరేట్ ఎదుట నిరసన చేపడుతున్న బాధితులను వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కలిసి సంఘీభావం తెలిపారు. బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకున్న ఆయన, వెంటనే జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రభుత్వ వైఫల్యాన్ని తీవ్రంగా ప్రశ్నించారు. సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను ఉద్దేశపూర్వకంగా వాయిదా వేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల భూములపై హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వం చేతులెత్తేసింది. నిరపరాధ ప్రజలను కార్యాలయాల చుట్టూ తిరిగేలా చేస్తూ అన్యాయం జరుగుతోంది. ఇక మౌనం కాదు... బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం" అని మెతుకు ఆనంద్ ఘాటుగా హెచ్చరించారు. ఈ అంశం జిల్లాలో ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తికి దారితీస్తుండగా, ప్రొహిబిటెడ్ ల్యాండ్స్ సమస్య రాజకీయంగా వేడెక్కుతోంది.

## స్వాతంత్రదినోత్సవ వేడుకల సందర్బంగా అన్ని శాఖలు నివేదికలు ఇవ్వాలి

**జయశంకర్ భూపాలపల్లి** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు తమ ప్రగతి నివేదికలను ఈ నెల 7వ తేదీ నాటికి అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.? కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాలులో సోమవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ, ఏర్పాట్లపై జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.